# నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 20-11-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 289 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### కేటీఆర్ ఢిల్లీలో డ్రామాలాడుతున్నాడు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో డ్రామాలాడుతున్నారని కాంగ్రెస్ లోక్ సభ సభ్యుడు మల్లు రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా లగచర్లలో అమాయక రైతులు, ప్రజలను అధికారుల పైకి రెచ్చగొట్టింది కేటీఆర్ కాదా? అని ప్రశ్నించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... పదేళ్ల పాటు తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌కు అధికారం ఇస్తే ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.

### బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

బంగాళాఖాతంలో అల్పపీడనాల సీజన్ జోరుగా సాగుతోంది. ఇప్పటికే పలు అల్పపీడనాలు ఏర్పడి దక్షిణాది రాష్ట్రాలకు మంచి వర్షాలనిచ్చాయి. తాజాగా, బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. ఈ నెల 21 నాటికి దక్షిణ అండమాన్ సముద్రాన్ని ఆనుకుని పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉంది.



## కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించిన

# సీఎం రేవంత్ రెడ్డి..

- కాళోజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- వరంగల్ పర్యటనకు ముందు రేవంత్ రెడ్డి ఎక్స్ లో పోస్ట్
- వరంగల్‌లో వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన
- నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ప్రజా పాలన -ప్రజా విజయోత్సవ వేడుకలు

వరంగల్,నవంబర్19,(నిజం చెపుతాం) సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ లో కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించారు. అలాగే కాళోజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అర్ట్ గ్యాలరీ సందర్శించారు.వరంగల్ పర్యటనకు ముందు రేవంత్ రెడ్డి ఎక్స్ లో పోస్ట్ చేశారు. అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇతర కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం డిజిటల్ పద్దతిలో వరంగల్?లో వివిధ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ప్రజా పాలన -ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సీఎం వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. సభకు వచ్చిన వారితో కరచాలనం చేశారు. వేదికపై దీపం వెలిగించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు. ఈ సభకు భారీ ఎత్తున మహిళలు వచ్చారు. శాంతి కుమారి స్వాగత ఉపన్యాసం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చినట్లు చెప్పారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్ ఇస్తున్నట్లు వివరించారు."తెలంగాణ చైతన్యపు రాజధాని.. కాళోజీ నుంచి పీవీ వరకు.. మహనీయులను తీర్చిదిద్దిన నేల.. స్వరాష్ట్ర సిద్ధాంతకర్త.. జయశంకర్ సార్‌కు జన్మనిచ్చిన గడ్డ.. హక్కుల కోసం వీరపోరాటం చేసిన సమ్మక్క - సారలమ్మలు నడయాడిన ప్రాంతం.. దోపిడీకి వ్యతిరేకంగా.. పిడికిలి బిగించిన చాకలి ఐలమ్మ యుద్ధ క్షేత్రం వరంగల్. వీరందరి స్ఫూర్తితో.. మనందరి భవిత కోసం వరంగల్ దశ-దిశ మార్చేందుకు నేడు వస్తున్నాను" అని రేవంత్ ట్వీట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రేపు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించనున్నారు. వేములవాడ పర్యటనకు రానున్నారు.

## రాష్ట్రపతి జోక్యంతోనే

# మణిపూర్‌లో మళ్లీ శాంతి

## మల్లికార్జున ఖర్గే...



న్యూఢిల్లీ,నవంబర్19,(నిజం చెపుతాం): ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో కొంతకాలంగా మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరారు. ఈ మేరకు ఆయన రెండు పేజీల లేఖ రాశారు. మణిపుర్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఫిర్యాదు చేశారు. ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేందుకు వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మణిపుర్‌లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల కారణంగా ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. లక్షలాది మంది రోడ్డున పడ్డారన్నారు. కేవలం రాష్ట్రపతి జోక్యం చేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని, మళ్లీ మణిపుర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించగలుగుతారని లేఖలో పేర్కొన్నారు.

## బ్రెజిల్ అధ్యక్షుడితో మోదీ భేటీ...




- జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్లిన ప్రధాని మోదీ
- కీలక అంశాలపై చర్చ
- వివిధ దేశాధినేతలతో విడివిడిగా భేటీ
- రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతిక అంశాల్లో సహకారం గురించి చర్చ

రియో డి జనిరో:,నవంబర్19,(నిజం చెపుతాం) జీ20 శిఖరాగ్ర సదస్సు లో పాల్గొనేందుకు బ్రెజిల్ (%దీతీఞఓఅశ్రీ%) వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశాధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా తో భేటీ అయ్యారు.ఇరుదేశాలకు లబ్ధి చేకూరేలా వివిధ ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. ప్రధానంగా విద్యుత్, జీవఇంధనం, రక్షణ, వ్యవసాయ రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకునే దిశగా భారత్ కృతనిశ్చయంతో ఉందని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.రెండు రోజుల నైజీరియా పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ ఆదివారమే బ్రెజిల్ చేరుకున్నారు. వివిధ దేశాధినేతలతో విడివిడిగా భేటీ అవుతున్నారు. పెట్టుబడులు, వివిధ రంగాల్లో పరస్పర సహకారం తదితర అంశాలపై చర్చిస్తున్నారు. 19వ జీ20 సదస్సుకు బ్రెజిల్ ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. రియో డి జనిరో వేదికగా జరుగుతున్న ఈ సదస్సులో జీ20 దేశాల ముఖ్యనేతలంతా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో మోదీ భేటీ అయ్యారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతిక అంశాల్లో సహకారం గురించి చర్చించామని భేటీ అనంతరం మోదీ వెల్లడించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఈ రెండు దేశాల సంబంధాలు మెరుగైన ప్రపంచానికి దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కుట్రలు, కిరాయి రౌడీలతో....

# అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

- వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లే

- వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారు
- విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయి
- సీఎం రేవంత్ రెడ్డి

హనుమకొండ,నవంబర్19,(నిజం చెపుతాం) వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు.వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. ఏడాది పాలన పూర్తి సందర్భంగా హనుమకొండ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ సభలో సీఎం పాల్గొన్నారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు.దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. తమను దీవించి పదవులిచ్చిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఎం రేవంత్ రెడ్డిఅన్నారు. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు.

### రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నాం: భట్టి..

అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. హనుమకొండలో ప్రజా పాలన విజయోత్సవ సభలో భట్టి మాట్లాడారు. "వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం. వారిని లక్షాధికారులను చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా మార్చే కార్యక్రమాలను చేపడుతున్నాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం వారికి కల్పిస్తున్నాం" అని భట్టి తెలిపారు. వరంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. డిజిటల్ విధానంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించారు. కాళోజీ జీవిత విశేషాలను తెలిపేలా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. కళాక్షేత్రం ముందు ఏర్పాటు చేసిన కాళోజీ విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు.



## ఢిల్లీలో కాలుష్యం కట్టడికి

# కృత్రిమ వర్షం ప్రతిపాదన..



న్యూఢిల్లీ,నవంబర్19,(నిజం చెపుతాం) దేశ రాజధాని ఢిల్లీలో గతకొన్నేళ్లుగా గాలికాలుష్యం తారాస్థాయికి చేరింది. దీనిపై తీవ్ర ఆందోళన నెలకొంది. సదరు రాష్ట్ర ప్రభుత్వం దీనిని కట్టడి చేసేందుకు పలు చర్యలు తీసుకుంటూనే ఉన్నా, అవి అనుకున్న మేర సత్ఫలితాలు ఇస్తున్న దాఖలాలు లేవు.స్మాగ్ గన్స్, సరిబేసి విధానంలో వాహనాల ప్రయాణం వంటి ప్రత్యామ్నాయాలు పరీక్షించినా అంతగా ఉపయోగం లేకుండా పోతోంది. కాగా ఇప్పుడు 'ఆర్టిఫిషియల్ రైన్' పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచిక (%ూూ×%) దాదాపు 500కి చేరుకుంది. దీంతో తీవ్ర స్థాయిలో పెరిగిపోయిన వాయు కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి కృత్రిమ వర్షాన్ని కురిపించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకుగాను క్లౌడ్ సీడింగ్‌ను అనుమతించాలని ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించింది. తద్వారా వాతావరణం నుంచి కాలుష్య కారకాలను తొలగించడంతో పాటు గాలి నాణ్యతను మెరుగుపరచడంలో ఇది సమర్థవంతంగా పనిచేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.క్లౌడ్ సీడింగ్ అనేది వాతావరణాన్ని మార్చడానికి ఉపయోగించే సాంకేతికత. సహజసిద్ధంగా వర్షం కురవడానికి ప్రతిగా కృత్రిమ పద్ధతుల్లో మేఘాల నుంచి వర్షపాతాన్ని పెంచడం దీని లక్ష్యం.

# జీవో నంబర్ 16 రద్దు...




హైదరాబాద్,నవంబర్19,(నిజం చెపుతాం) తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. జీవో నంబర్ 16ను రద్దు చేసింది. దీంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తూ జీవో నంబర్ 16ను జారీ చేసింది.దీనిపై కొంత మంది హైకోర్టు ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని.. అందుకే జీవో నంబర్ 16 రద్దు చేస్తున్నట్లు ప్రకటించిందని పిటిషనర్లు పేర్కొన్నారు.రెగ్యులరైజేషన్ అయిన ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ అయినట్లు తెలిసింది. వీరంతా హైకోర్టు తీర్పుతో భయపడుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారులను సంప్రదించగా.. హైకోర్టు ఆర్డర్ కాపీ వస్తే కానీఅస్సలు విషయం ఏమిటో తెలియదని పేర్కొంటున్నారు. తీర్పును బట్టిం ఎలాంటి నిర్ణయం తీసుకుంటామనేది ఆధారపడి ఉందని వివరించారు.కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లు ప్రధానంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవో నంబర్16 ను కొట్టేయడంతో తమ సంతోషం ఆవిరి అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ అధినేత పలు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వ్యవస్థ లేకుండా చేస్తామని చెప్పారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పారు. ఆ పార్టీ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ జీవో నంబర్ 16ను తీసుకొచ్చారు.

# వణికిస్తున్న చలి...



హైదరాబాద్,నవంబర్19,(నిజం చెపుతాం) తెలంగాణలో క్రమంగా చలి తీవ్రత పెరుగుతోంది. పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి పెరుగుతోంది. పలు ప్రాంతాల్లో 12 నుంచి 14 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి.రాత్రి పూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. ఉట్నూర్, నార్నూర్, జైనూర్, తిర్యాణి, నేరడిగొండ, పెంబి మండలాల్లోని ఏజెన్సీ గ్రామాల్లో 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయింది.మిగతా జిల్లాల్లో కూడా చలి పెరుగుతోంది. ఇటు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో కూడా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో మూడు రోజులుగా చలిగాలుల తీవ్రత పెరిగింది. రంగారెడ్డి జిల్లా చౌదరిగూడెంలో 12.2 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాబాద్‌లలో 12.6 డిగ్రీలు, మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లిలో 13.8 డిగ్రీలు, కుత్బుల్లాపూర్, శామీర్‌పేటలో 14.4 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మన్నెగూడలో 12.2 డిగ్రీలు, కోట్‌పల్లిలో 12.4, వికారాబాద్‌లో 12.7డిగ్రీల, అత్యల్ప ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి.ఇక రాజధాని హైదరాబాద్ లో కూడా చలి తీవ్రత పెరుగుతోంది. శివారు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతోన్నాయి. పలు ప్రాంతాల్లో 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలి తీవ్రత పెరగడంతో ఉదయం వాకింగ్ వెళ్లే వారి సంఖ్య తగ్గుతోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే రోజుల్లో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అటు ఏపీలో కూడా చలి తీవ్రత పెరుగుతోంది. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో భారీగా ఉష్ణోగ్రతలు తగ్గాయి. ముంచింగిపుట్టులో 9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు అయింది. పాడేరులో 12 డిగ్రీలు, మినుములూరులో 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయింది. పగటి పూట ఎండ ఉన్నప్పటికీ రాత్రి కాగానే ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయు. చలి తీవ్ర పెరుగుతోన్న నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. రాత్రి, తెల్లవారుజామున అత్యవసరం ఉంటే బయటకు వెళ్లాలని చెబుతున్నారు.

## శ్రీ కంఠమహేశ్వర దేవస్థానం కళ్యాణం,బోనాలు విజయ చేసిన వాళ్లందరికీ ధన్యవాదాలు



దేవస్థానం అధ్యక్షు రాపర్తి కరుణాకర్ గౌడ్,మమత,దేవస్థాన కమిటీ

సంస్థాన్ నారాయణపురం,నవంబర్19,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి కళ్యాణం,బోనాలు విజయవంతం చేసిన గౌడ కుల బంధువులకు,గ్రామ ప్రజలకు,భక్తులకు ధన్యవాదాలు తెలయ చేశారు దేవస్థాన అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్,మమత.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు,తదితరులు,పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఎస్ ఐ కి సన్మానం



మునుగోడు నవంబర్ 19 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎస్ ఐ. ఇరిగి రవి గారిని భారతీయ జనతా పార్టీ మునుగోడు మండల కమిటీ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో చిరు సన్మానం చేసిన మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య,జిల్లా పార్టీ కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, కలవడం జరిగింది ఈకార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, ఏర్పుల క్రాంతి కుమార్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,బోయపల్లి రవి తదితరులు పాల్గొన్నారు...

## యాదగిరిగుట్ట పట్టణం నల్లచెరువులో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 19(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని నల్లచెరువు వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు ని ర్వ హిం చా రు. యాదగిరిగుట్ట మండల పరిధిలోని దాతర్ పల్లి వద్ద సొంత నిధులతో డిపిని ఏర్పాటు చేయడం ద్వారా యాదగిరిగుట్ట మండల నల్ల చెరువు,తోపుగాని చెరువు,గండి చెరువులు నిండి అలుగు పారుతుండడంతో మంగళవారం రోజు ఆ నీటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పాటు పట్టణంలో పెద్దమోరి పుర్తి స్థాయిలో మురికిగా ఉండటం ఇప్పుడు వచ్చిన ఈ నీటితో పెద్ద మోరిలో ఉన్న మురికి పూర్తిగా కొట్టుకపోవడంతో పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన గాలి దోమలు లేని ప్రదేశంగా మారింది. ఈ మేరకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పట్టణంలోని పలు కాలనీల వద్ద డ్రైనేజీని పరిశీలించి, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,అధికారులు, యాదగిరిగుట్ట,పట్టణ,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 19(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని బంజారాహిల్స్ లోని తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పట్టణ పార్టీ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో స్థానిక బంజారాహిల్స్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ హడ్ హక్ కమిటీ కన్వీనర్ కుందారపు కృష్ణా చారి పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు దూసరి చంద్ర శేఖర్ గౌడ్,నాయిని విద్యాసాగర్,మాటూరి శ్రీనివాస్,అరేపల్లి రాము, మాటూరి ఆంజనేయులు,సిరికొండ సైదులు,ఇటుకల స్వామి,మండల పార్టీ నాయకులు ఎర్రబోయిన రమేష్,కనకయ్య,శ్రీనివాస్ మేస్త్రి,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జయంతి సందర్బంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి ఘన నివాళి



సంస్థాన్ నా రా య ు ణ పు ర ం , న వ ం బ ర్ 1 9 , ( ని జ ం చె పు తా ం ) : స ం స్థా న్ నారాయణపురం మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది..కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,కార్యదర్శులు ఏపూరి సతీష్,నోముల మాధవరెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మెగావత్ రెడ్డి నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎండి నయీమ్ షరీఫ్, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు రతు పల్లి యాదయ్య, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు రాచకొండ లింగస్వామి,మాజీ సర్పంచ్ సరిపల్లి సత్యనారాయణ,మహేశ్వరం విగ్నేశ్వర్,రేవనపల్లి గోపాల్,ఎండి యూసుఫ్ ఖాన్, పాలకూర్ల స్వామి గౌడ్,కుర్ర దేవా నాయక్, అంతటి ఇస్తారి గౌడ్,గుండమల్ల మల్లేష్,మందు గుల దానయ్య,రేవనపల్లి బిక్షపతి,రాస మల్ల వీరస్వామి,ఏపూరి గోపాలు శెట్టి శంకరప్ప, గార్లపాటి వెంకటేశం గుప్తా,చింతకింది రాములు,చిలువేరు నరసింహ,ఎర్రోళ్ల ముత్తయ్య,కట్ట రాములు,పెద్దగోని గిరి గౌడ్,గునిగంటి రాజు గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## బీసీ పొలిటికల్ యువజన జేఏసీ మండల కమిటీ అధ్యక్షుడిగా గజ్జ నాగరాజు గౌడ్



చింతపల్లి నవంబర్ 19 నిజం చెపుతాం..

చింతపల్లి మండల పరిధిలోని బీసీ పొలిటికల్ యువజన జేఏసీ మండల కమిటీ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ ఆదేశాల మేరకు, బీసీ పొలిటికల్ యువజన జేఏసీ చింతపల్లి మండల అధ్యక్షునిగా గజ్జ నాగరాజు గౌడ్ నియామకం చేయడం జరిగింది.దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం కార్యాలయంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ బీసీ పొలిటికల్ యువజన జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ కొండమల్లపల్లి మండల అధ్యక్షులు కలగొని రమేష్, ధనరాజ్ యాదవ్,అనిల్ గౌడ్, సురేష్ యాదవ్,చిక్కొండ సాయిరాం కురుమ, గజ్జ అనిల్ గౌడ్,పెద్దగోని కుమార్ గౌడ్, గౌని రాకేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## వేముల రమేష్ గారి కుటుంబనికి 5000/-రూపాయాలు ఆర్థిక సాయం



మోటకొండూరు: నవంబర్ 19(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల పరిధిలోని కదిరేనిగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ...మరణించిన వేముల రమేష్ గారి కుటుంబనికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్ల%శీ%ల సంజీవరెడ్డి ఆర్థిక సహకారంతో కదిరేణిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పైళ్ల గణపతి రెడ్డి ఆధ్వర్యంలో 5000 రూపాయాలు ఆర్థిక సహాయం వేముల రమేష్ కుటుంబనికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి,ఆత్మకూరు పాక్స్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల మల్లారెడ్డి,నాంచారిపేట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పైళ్ల రమేష్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల కృష్ణ కుమార్,రాంపల్లి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఇవ్వాలి ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్.




మునుగోడు నవంబర్ 19 (నిజం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాలైన బిసి,ఎస్సి,ఎస్టీ,ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు సమస్యలను పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు బుడిగపాక లింగస్వామి కోరారు. మండల కమిటీ ఆధ్వర్యంలో మునుగోడు మండల ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలొ ఉన్న ప్రజలందరికీ కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్యని అందించాలని, ప్రజలందరి నాణ్యమైన ఉచిత వైద్యం అంధించాలని సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను కాపాడాలి ప్రతీ గ్రామంలో ఆధునిక హాస్పిటల్ నిర్మించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 డిమాండ్స్ ను ఉంచుతున్నామని అన్నారు. ప్రజలందరికీ చేసుకోవడానికి వారి అర్హతలను బట్టి ఉపాధిని కల్పించాలన్నారు. అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యం గల ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలని, అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లునీ నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ 5 పథకాలకు పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కాన్షిరం పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల బ్రతుకులు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి రాసమల్ల కృష్ణ, కో కన్వీనర్స్ లక్ష్మయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం కోసం కృషి - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ భవన్‌లో ఈరోజు భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జీవితచరిత్ర రాజకీయాల్లో రాణించాలనుకునే మహిళలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆమె కుటుంబం దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప నాయకులను అందించింది. ఇందిరమ్మ రాజ్యాన్ని నిర్మించడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, మరియు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం కోసం కృషి - ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి




మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ భవన్‌లో ఈరోజు భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జీవితచరిత్ర రాజకీయాల్లో రాణించాలనుకునే మహిళలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆమె కుటుంబం దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప నాయకులను అందించింది. ఇందిరమ్మ రాజ్యాన్ని నిర్మించడమే లక్ష్యంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, మరియు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి,గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి.




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 19(నిజం చెపుతాం)

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలనీ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున యాదగిరిగుట్ట బస్ డిపో ముందు ఆర్టీసీ కార్మికులపై వేదింపులు అరికట్టాలని సిఐటియు రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ భూపాల్ మాట్లాడుతూ...2019 డిసెంబర్ నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలను ఎత్తివేయాలని,తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి బి.ఆర్.యస్ సంఘాల పై ఆంక్షలు విధించిందని అధికారంలోకి రాగానే ఆర్టీసీ లో యూనియన్ కార్యకలాపాలకు అనుమతిస్తామని కాంగ్రెస్ పార్టీ కార్మికులకు హామీ ఇచ్చి 11 నెలలు పూర్తి అయినా ఇంత వరకు ఆ హామీ అమలు చేయలేదని విమర్శించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం మాట్లాడుతూ...కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం పాలకుల భిక్ష కాదని కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ హక్కు అని తెలియజేశారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారం చేపట్టిన పాలకులు ఆ రాజ్యాంగం కల్పించిన ప్రజాతంత్ర హక్కులను కాలరాయడం చాలా దుర్మార్గమని విమర్శించారు. ఇప్పటికైనా ఆర్టీసీలో యూనియన్ ఎన్నికలు నిర్వహించి ప్రజాతంత్ర హక్కులను కాపాడని విజ్ఞప్తి చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్,సబ్బూరు సత్యనారాయణ,బోడ భాగ్య,మాయ కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు,ప్రీమియర్ యూనియన్ జనరల్ సెక్రటరీ చుక్క రమేష్, మాజీ జనరల్ సెక్రటరీ పుప్పాల గణేష్,హమాలీ యూనియన్ అధ్యక్షులు చుక్కల కృష్ణ, నాయకులు వెంకటయ్య, వెంకటేష్,నగేష్,అన్నపూర్ణ,శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు %-% నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

భారత మాజీ ప్రధానమంత్రి, విశిష్ట నాయకురాలు స్వర్గీయ ఇందిరాగాంధీ గారి జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ చైర్మన్ రోశయ్య, కౌన్సిలర్లు దుర్గ సత్యం, ఖాదర్ భాయ్, సలీమ్ భాయ్, గోవింద్ రెడ్డి, దుర్గారావు, అశోక్, అంజయ్య, నాగరాజు, వంశీ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ జీవితమే దేశం కోసం అంకితం అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆమె చేసిన సేవలు అపూర్వమని, ఆర్థిక సామాజిక సమానత్వాన్ని పెంపొందించడంలో ఆమె పాత్ర కీలకమని ప్రశంసించారు. గ్రీన్ రివల్యూషన్, పేదలకు రుణమాఫీ వంటి కీలక నిర్ణయాలు ఆమె నాయకత్వ దక్షతకు నిదర్శనమని కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ సభ్యులు పుష్పగుచ్ఛాలు సమర్పించి, దేశ అభివృద్ధికి ఆమె చేసిన విశేష కృషిని స్మరించుకున్నారు. ఇందిరాగాంధీ జీవితం యువతకు స్ఫూర్తిగా నిలవాలన్నది భార్గవ్ అభిప్రాయం.

## మిర్యాలగూడలో సిపిఐఎం జిల్లా మహాసభల విజయోత్సాహం: భాగ్యనగర్ కాలనీలో పోస్టర్ల ఆవిష్కరణ, విరాళాల సేకరణ



మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: మిర్యాలగూడ 13వ వార్డు భాగ్యనగర్ కాలనీ సిపిఐఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 2న జరగబోయే సిపిఐఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయడానికి విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, సిపిఐఎం పార్టీలో కార్యకర్తలు, సానుభూతిపరులు ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భాగ్యనగర్ కాలనీలో సిపిఐఎం పార్టీ జిల్లా మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 13వ వార్డు సిపిఐఎం శాఖ కార్యదర్శి కోడి కృష్ణ మాట్లాడుతూ, "డిసెంబర్ 2న జరగబోయే ఈ బహిరంగ సభకు మహిళలు, పార్టీ నాయకులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని" పిలుపునిచ్చారు. సిపిఐఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యురాలు పాదూరు గోవర్ధన మాట్లాడుతూ, "ఈ సభతో సిపిఐఎం పార్టీ ప్రాధాన్యతను మరింతగా ప్రజల్లోకి చేర్చగలుగుతామనే విశ్వాసం ఉంది" అన్నారు. సిపిఐఎం సభ్యులు దాసోజు బ్రహ్మాచారి, సతీష్, గార్లపాటి అంజిరెడ్డి, జూలకంటి ఇంద్రసేనారెడ్డి, నిర్మల సుజాత పాల్గొన్నారు.

## ముదిరాజుల గోడపత్రిక ఆవిష్కరణ



మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

ఈరోజు మధ్యాహ్నం 1 గంటకు జ్యోతిబాపూలే భవనం వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈనెల 21వ తేదీన జరగనున్న ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం మరియు ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముదిరాజ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అవతారపు మురళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయిలో నేతలందరూ పాల్గొని జాతి ఐక్యతను చాటాలని" పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథి ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజర్ కోల సైదులు మాట్లాడుతూ, "ముదిరాజ్ కులస్తుల ఐక్యతతోనే బీసీ-డీ నుండి బీసీ-ఏ కేటగిరీకి మార్పు సాధ్యమవుతుందని, రాజకీయ అధికారాన్ని పొందడమే జాతికి ఉన్నత స్థాయి సాధించడంలో కీలకం అవుతుందని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో-కన్వీనర్ దాసరాజు జయరాజు, తవిటి సైదులు, నక్క సుదర్శన్, బంటు యాదగిరి, పతాని కృష్ణ, కోల నాగరాజు, చింతకాయల శ్రవణ్ కుమార్, పర్సనబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నేతలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమష్టిగా పాల్గొని గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ జెండాను ఎగురవేసి జాతి ఐక్యతను ప్రదర్శించారు.

## ఘనంగా ఇందిరా గాంధీ గారి జయంతి



- ఇందిరా గాంధీ గారి చిత్రా పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 19(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ తొలి మహిళా ప్రధాన మంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా ఇందిరా గాంధీ గారి చిత్రా పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు, ప్రజా ప్రతి నిధులు, అధికారులు,యాదగిరిగుట్ట మండల,పట్టణ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల గిరిజన గురుకుల పాఠశాల భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి




మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: ఈ రోజు స్థానిక ఎన్‌ఎస్పి గెస్ట్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవినాయక్ దామరచర్ల గిరిజన గురుకుల పాఠశాల (బాయ్స్) భవన నిర్మాణ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

ఆయన మాట్లాడుతూ, "ఈ పాఠశాల విద్యార్థులు అద్దె భవనంలో చదువుకుంటున్నారు. అక్కడ సరిపడ వసతులు, స్నానగదులు, మరుగుదొడ్లు లేవు. ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యా వాతావరణం లేకపోతున్నది. ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుకుంటున్నాం," అని ఆయన చెప్పారు. ధీరావత్ రవినాయక్ గారు సంబంధిత అధికారులు, భవన నిర్మాణ గుత్తేదారులతో చర్చించి, ఈ విద్యా సంవత్సరంలో పనులు పూర్తిచేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనావత్ శ్రీను నాయక్, నల్గొండ జిల్లా అధ్యక్షులు అఖిల్ నాయక్, సురేష్ రాజు, మహేష్ నాయక్, కృష్ణ నాయక్, తరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ డి.ఎస్.పి కి బిజెపి వినతి పత్రం





మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: మిర్యాలగూడ డివిజన్ పరిధిలో అక్రమ వలసవాదులపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మిర్యాలగూడ శాఖ నేడు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు కు వినతి పత్రం సమర్పించింది.

వివరాల ప్రకారం, మిర్యాలగూడలో బాంగ్లాదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ కొలకత్తా వంటి వివిధ రాష్ట్రాల నుండి రోహింగ్యాంగులు అక్రమంగా వలస వచ్చి నివసిస్తున్నారు. ఈ వారు ఆధార్ కార్డులు, ధ్రువీకరణ పత్రాలు లేకుండా స్థానికులుగా పేరుపెట్టి మొగ్గం పనులు, మహిళలను మోసం చేయడములో పాల్గొంటున్నారు. ఇటీవల హైదరాబాద్ లో లవ్ జిహాద్ పేరుతో హిందూ అమ్మాయిలను మోసం చేసే సంఘటనలు వెలుగుచూడటం, అలాగే చీరలకు ఎంబ్రాయిడ్ పేరుతో పట్టణ ప్రజలను మోసం చేసే ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో, అక్రమ వలసవాదులపై నిఘా ఏర్పాటు చేసి, వారి ఆధార్ కార్డులను పరిశీలించి, ఆధారాలు లేకుండా ఉంటే వారిని అదుపులోకి తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర నాయకులు వనం మదన్ మోహన్, ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి సైదులు, పట్టణ అధ్యక్షులు బొట్టు సోములు, జిల్లా ఉపాధ్యక్షులు బంటు యదగిరి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్ నాయక్, చిలుకూరి శ్యామ్, దుండిగాల కృష్ణ, పగడాలా యాదగిరి, నాగరాజు, రమేష్, కొండల్ బీజేవైఎం నాయకులు నేరెళ్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మిర్యాలగూడ పట్టణంలో శాంతి భద్రతలను కాపాడేందుకు కీలకమైనది.

## ఎమ్మార్పీఎస్ మిర్యాలగూడ నూతన మండల కమిటీ ఎన్నిక



-అధికార ప్రతినిధిగా దైద సురేష్ మాదిగ

మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలో జరిగిన ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీకి ఏర్పాటు చేయడం జరిగింది మచ్చ ఏడుకొండలు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన మిర్యాలగూడ ఎంఆర్పిఎస్ కమిటీ ఎన్నికలు ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్గొండ జిల్లా ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరు సోమన్న ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా మహంకాళి సురేష్ మండల అధికార ప్రతినిధిగా దైద సురేష్ ఎన్నిక కావడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరువు శ్రీశైల మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ ఎం ఎస్ పి నల్గొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి నాయకులు మడుపు శ్రీనివాస్ మాదిగ. ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు దైద రవి మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ నూక పంగు మోహన్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు సంద్ర నాగరాజు, వల్లపు దాస్ నాగయ్య అంబేద్కర్యువజన సంఘం అధ్యక్షులు దైద శ్రీనివాస్ వేములపల్లి మండలం ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మెరుగు భరత్ కుమార్ మాదిగ... కిరణ్. తదితరులు పాల్గొన్నారు

## రైతు నేస్తం రైతు వేదిక కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి ఉద్ఘాటన



మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న రైతు వేదికలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి వీడియో కాన్ఫరెన్స్ లో ఏడీఏ దేవిసింగ్ తో కలిసి పాల్గొని, రైతులకు కీలక సూచనలు చేశారు. వరి పంట పొలాల్లో కోయకాలను కాల్చితే భూసారం తగ్గిపోతుందని, తగలబెట్టకుండా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు వ్యవహరించాలని చెప్పారు. ఐకేపి సెంటర్లలో ధాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతోపాటు రూ. 500 బోనస్ అందిస్తుందని తెలిపారు. అలాగే కల్తీ విత్తనాలను విక్రయించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మహబూబ్ అలి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మండల నాయకులు సారెడ్డి శంకర్ రెడ్డి, కాంచుగట్ల లింగయ్య యాదవ్, ఏఓ సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందేశం రైతుల సంక్షేమానికి కిసాన్ కాంగ్రెస్ పోషిస్తున్న పాత్రను సూచిస్తుంది.

## తనిఖీ నిర్వహించిన అడిషనల్ కలెక్టర్



వలిగొండ నవంబర్ 19 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మంగళవారం వలిగొండ మండలంలోని ఐకెపి మరియు పిఎసిఎస్ కేంద్రాలను తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. అదేవిధంగా సంగం గ్రామంలోని దాన్యలక్ష్మి రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ తహసీల్దార్ కృష్ణారెడ్డి, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ లు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావాలి



వలిగొండ నవంబర్ 19 (నిజం చెపుతాం)

ముదిరాజ్ లు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ దొంతరబోయిన కృపా సాగర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు బత్తెపు రంగనాథ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాథ్ తో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సహజ వనరులైనటువంటి చెరువుల పైన ముదిరాజ్ లు ఆధారపడి జీవిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఆయన తెలిపారు. ముదిరాజ్ లు ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకొని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామ ముదిరాజ్ మహాసభ గ్రామ యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా గుర్రాల రాములు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా బత్తెపు శ్రీను ముదిరాజ్ మరో 11 మంది సభ్యులతో, అదే విధంగా యువజన కమిటీ అధ్యక్షులుగా నిమ్మల సురేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా చెవ్వ శివ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా చెవ్వ మధు ముదిరాజ్ మరో 11 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈనెల 21న నిర్వహించే తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల వాల్పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బండి రవికుమార్ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం డైరెక్టర్ గా ఎన్నికైన సందర్భంగా ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తెపు శేఖర్ నిమ్మల శేఖర్, సూరబోయిన దయాకర్, కలువల లింగస్వామి, బొల్లెబోయిన శేఖర్, చెవ్వ నాగరాజు, ఇట్టబోయిన శంకరయ్య, మారబోయిన పరశురాములు, చెవ్వ పెద్ద వెంకటేశం, చెవ్వ లక్ష్మయ్య, బొల్లె బోయిన బిక్షం, చెవ్వ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వానం



యాదగిరిగుట్ట,నవంబర్19 (నిజంచెపుతాం)

సాదువెల్లి గ్రామంలో అతి పురాతన శ్రీ శ్రీ శ్రీ శివ రామాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణాన శంకుస్థాపన కార్యక్రమం ఈనెల 25న నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆహ్వానిస్తూ మంగళవారం గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువాతో సత్కరించి, ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకే ప్రసాద్,డొంకెన బాలరాజు,డొంకెన గణేష్,డొంకెన సిద్ధులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం వ్యాపారి అరెస్టు:



అడవిదేవులపల్లి:నవంబర్ 19(నిజం న్యూస్)

అడవిదేవులపల్లి మండల పరిధిలోని బాలెంపల్లి గ్రామంలో

తేదీ. 28.07.2024 రోజు బాల్నేపల్లి గ్రామములో శిధిలావస్తలో ఉన్న ఇంటిలోఅక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ చేసినట్లు నమ్మదగిన సమాచారం మేరకు అడవిదేవులపల్లి పోలీసులు రైడ్ చేసి సుమారు (04) క్వింటాల్ల బియ్యం పట్టుబడి చేసి ఇంటి యజమాని రమావత్ ధనమూర్తి తో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేయనైనది. అట్టి కేసులో విచారణ చేయగా రెంటాలకు చెందిన బియ్యం వ్యాపారి తిప్పబత్తుల వెంకటనారాయణ అలియాస్ నారాయణ అనే అతడు బాల్నేపల్లి గ్రామానికి చెందిన రమావత్ కోటేశ్వర్ రావు , రమావత్ ధనమూర్తి అను ఇద్దరి చేత గవర్నమెంట్ వారిచే పేద ప్రజలకు పంపిణీ చేయబడే ప్రజాపంపిణీ బియ్యన్ని అమయాక ప్రజలను మోసం చేస్తూ తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ ఆంధ్రాకే చెందిన అంగోతు రాంబాబు, పెంటబోయిన సైదారావు అనే ఇద్దరు చేత ఆంధ్రాకు అక్రమంగా తరలిస్తున్నట్లుగా తెలిసినది. ఇట్టి కేసులో పరారిలో బియ్యం వ్యాపారి నారాయణను ఈరోజు పట్టుబడి చేసి రిమాండ్ కు తరలించామని అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## దేశం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం




**మునుగోడు నియోజకవర్గం మైనారిటీ నాయకుడు రహీం షరీఫ్**

సంస్థాన్ నారాయణపురం ,నవంబర్ 19 (నిజంచెపుతాం):భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించిన మునుగోడు నియోజకవర్గం మైనారిటీ నాయకుడు ఎండీ రహీం షరీఫ్.అనంతరం రహీం షరీఫ్ మాట్లాడుతూ దేశానికి ఇందిరమ్మ చేసిన సేవలు మరువలేనివన్నారు. గరీబి హఠావో నినాదంతో దళిత,గిరిజన ,బహుజన వర్గాలకు లబ్ధి చేకూర్చేలా ముందుకెల్లిన ఘనత ఇందిరమ్మ కే దక్కుతుంది అని అన్నారు.దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అన్నారు.దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అని కొనియాడారు.

## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

రాజపేట,నవంబర్19 (నిజంచెపుతాం) స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107 జయంతి సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్,నాయకులు నమిలి కేదారి గౌడ్, ఐరేని నవీన్, పొట్ట బత్తిని వెంకటేష్, బిక్షపతి రేగు సిద్ధులు, అంకతి రమేష్, ఆకిరెడ్డి రమేష్, చంద్రశేఖర్,కాకల్ల భరత్, భద్రయ్య, సిద్ధులు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెూండా యాక్టివా స్కూటర్ ను ట్రాలీతో ఢీకొన్న దుర్ఘటన, యువకుడు మృతి

మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

నిన్న 18-11-2024 ఉదయం 11.00 గంటలకు మృతుడు గోగులముడి తోబి వయస్సు 40 సంవత్సరాలు, వృత్తి వైపు వై టి పి ఎస్ లో వెల్డింగ్ పని, నివాసం రాశి ఫ్యాక్టరీ క్వార్టర్స్ వాడపల్లి, అరిపిరాల, నందివాడ మండలం, క్రిష్ణా జిల్లా, నందివాడ. మృతుడు తన హెూండా యాక్టివా స్కూటర్ (ఎపి 40 డిఎన్ 7925) నడుపుతూ పని మీద మిర్యాలగూడ వస్తూ, గూడూర్ దగ్గర నార్కెట్ పల్లి-అద్దంకి రహదారి పై ఉన్న బజాజ్ మాక్సిమా ట్రాలీ ఆటో (ఎపి 39 టీసి 3098) కు వెనుక చక్రాల మినీ ట్రాలీని జాగ్రత్తలతో పార్కింగ్ చేయకుండా ఉంచడంతో, అతని స్కూటర్ ఆ ట్రాలీతో ఢీకొని తీవ్ర గాయాలు పడ్డాడు. చికిత్స కోసం విజయవాడకు తరలించినప్పటికీ, నిన్న రాత్రి 7.00 గంటలకు మృతిచెందాడు.మృతునికి ఒక కుమార్తె ఉన్నారు. మృతుని భార్య, దేవీ స్కూల్‌లో ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆమె ఇచ్చిన దరఖాస్తు ఆధారంగా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.పి.లోకేష్ ఎస్ఐ ఆఫ్ పోలీస్, మిర్యాలగూడ రూరల్

## పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

తుంగతుర్తి ప్రతినిధి నవంబర్19 నిజం చెపుతాం

తెలంగాణలోని పేద ప్రజల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో మంగళవారం హనుమకొండ జిల్లా ఆర్ట్స్ కాలేజీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇందిరా మహిళ శక్తి విజయోత్సవ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సందర్బంగా మహిళలు సభకు వెళుతున్న తరుణంలో బస్సులకు జెండా ఊపి వారి ప్రయాణాన్ని ప్రారంభింపజేశారు అనంతరం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశ ప్రధాని ఇందిరాగాంధీ పరిపాలనలో పేద ప్రజలందరికీ బ్యాంకు ఖాతాలు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పేద ప్రజలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ కాలంలోనే ప్రారంభించినట్లు పేర్కొన్నారు పేద ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాము లు, మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, పిఎసిహెచ్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్, కందుకూరు లక్ష్మయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల నవంబర్ 19 (నిజంచెపుతాంన్యూస్):

నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలు మాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ డైరెక్టర్లు మచ్చ శ్రీనివాస్ దేవులపల్లి శంకరాచారి కౌన్సిలర్లు రణపంగా నాగయ్య ఎస్ కే భాష మండల ఎస్టి సెల్ అధ్యక్షులు పాండు నాయక్ మండల కిసాన్సేలాధ్యక్షులు కత్తి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల కోటేశ్వరరావు మాజీ కోఆప్షన్ నెంబర్ ఖాదర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లం చెట్ల రమేష్ బాబు మాజీ సర్పంచ్ ఆకార వెంకటేశ్వర్లు మాజీ ఎంపీటీసీ అమరారపు శ్రీరాములు మాజీ సర్పంచ్ జంగిలి వెంకటేశ్వర్లు మాజీ ఉపసర్పంచ్ కుంకు శ్రీనివాస్ రూపవతు మంగ్యానాయక్ కొణతం రామ్ రెడ్డి కొనతం ఆదిరెడ్డి ఘంట సైదులుగోపగాని మారయ్య గౌడ్ ఏ వన్ కలీం బాయ్ లక్ష్మారెడ్డి మా లోతు గోవింద నాయక్ కూతాటి అంజయ్య ఆవుల సతీష్ కెమెరామెన్ ఆర్కే సిద్ధపంగు రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెత్తా, దుర్వాసనతో బైపాస్ రోడ్ ప్రజలకు జంట సమస్యలు





మిర్యాలగూడ నవంబర్ 19 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలోని తండా బైపాస్ రోడ్ వై జంక్షన్ నుండి ఈదులగూడెం బైపాస్ చౌరస్తా వరకు, అలాగే ఖమ్మం బాదలాపురం బంధం వరకు రోడ్డు పక్కన చెత్తాచెదారంతో కలుషిత వాతావరణం ఏర్పడుతోంది. ముఖ్యంగా చికెన్ షాపుల నుంచి వెలువడుతున్న కోళ్ల వేస్టేజీలు, పాడైపోయిన పండ్లు, ఇతర చెత్తను రోడ్డు పక్కన పడేయడం వల్ల తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది.

సామాజిక సేవకుడు మారం శ్రీనివాస్ ఈ సమస్యను మున్సిపాలిటీ కమిషనర్, చైర్మన్ దృష్టికి తీసుకువెళుతూ, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన మాట్లాడుతూ, ఈ పరిస్థితుల వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా పెద్దలు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

ముఖ్య సమస్యలు:

1. దుర్వాసనతో బాధలు: చెత్తను కాల్చడం వల్ల వచ్చిన పొగ, దుర్వాసన వాతావరణాన్ని కలుషితం చేస్తోంది.
2. దోమల ఉత్పత్తి: చెత్త పేరుకుపోవడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తోంది.
3. ఆరోగ్యపరమైన సమస్యలు: వృద్ధులు, చిన్నారులు శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారు.

మారం శ్రీనివాస్ ప్రజల తరఫున విజ్ఞప్తి చేస్తూ, "చెత్త సమస్య పరిష్కారానికి మున్సిపాలిటీ తక్షణ చర్యలు తీసుకుని, ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలి," అని పేర్కొన్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మున్సిపాలిటీపై ఉందని స్థానికులు చెబుతున్నారు.

## గ్రామపటం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థినిలు



పెన్ పహాడ్ ప్రతినిధి నవంబర్ 19 నిజం చెబుతాం:

గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు నవంబర్ 19న గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థినీలు మంగళవారం గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ ( పి ఆర్ ఏ ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె- గడ్డిపల్లి ప్రోగ్రాం అసిస్టెంట్ మరియు రావే ఇంచార్జ్ ఆకుల నరేష్ తెలిపారు. దూపహాడ్ గ్రామ పంచాయితీ వద్ద నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం ద్వారా ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళికప్రాంతం ,సంపద ర్యాంకింగ్,కాలక్రమం,చపాతి పటం,నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు, చీడ పీడల నివారణ కు ఆచరిస్తున్న అంశాలపై అవగాహనా కలిపించారు.

అదేవిధంగా రైతులు భూసార పరీక్షలు చేయించుకోకుండా ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కే.వి.కె ప్రోగ్రాం అసిస్టెంట్ డి.ఆదర్శ (సస్య రక్షణ విభాగం) , ఎన్. సుగంధి (గృహ విజ్ఞాన శాస్త్రం) మరియు పంచాయతి కార్యదర్శి-స్వప్నబీ గ్రామ రైతులు లక్ష్మీ నర్సయ్య,నవీన్,రవీందర్,సత్యం,కొట్టయ్య,బోరమ్మ,లచ్చమ్మ,రంగమ్మ,శ్రీనివాస్,సైదులుబీ వ్యవసాయ విద్యార్థినిలు సి.హెచ్ ఐశ్వర్య, కె.అక్షయ, మం.అక్షిత, వి.అమూల్య, ఎల్. భావన, కె.భవాని, కె. భవ్య, పి. దీక్షిత, కె. దీప్తి ప్రియ, కె .డెలిన, కె.స్నేహ, కె.దివ్య శ్రీ, ఎ.గీతిక, వి.లలిత, యం.దుర్గ శ్రీ, డి.ప్రితిక, పి .కీర్తన పాల్గొన్నారు....

## ఎమ్మెల్యే కేసీఆర్ ను రీకాల్ చేయాలి.



సిపిఐ నాయుడు డిమాండ్.

నేరేడుచర్ల నవంబర్ 19( నిజం చెపుతాం న్యూస్):

గజ్వేల్ ఎమ్మెల్యే కెసిఆర్ ను రీకాల్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు.మంగళవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ. శాసనసభకు ఎన్నికైన ఎమ్మెల్యేలకు నెలకు రెండు లక్షల 94 వేల రూపాయలు జీతం ఇస్తారని, అంటే రోజుకు సుమారు పదివేల రూపాయలు ప్రజాధనాన్ని శాసనసభ్యుడికి అలవెన్స్ కింద ఇస్తారని అంతేకాకుండా ఫోన్ బిల్లు, వాహన సౌకర్యం డ్రైవర్ జీతభత్యాలు ఎమ్మెల్యే ఫామ్ హౌస్ అందుకు అయ్యే నిర్వహణ హైదరాబాదులో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఉండే సౌకర్యం మొత్తం కలిసి సుమారు 6 లక్షల రూపాయలు ప్రతి నెల శాసనసభ్యుడికి అందుతాయి అని కెసిఆర్ గారికి గత సంవత్సర కాలంగా సుమారు 70 లక్షల రూపాయల ప్రజా ధనం ఆయనకు అలవెన్స్ రూపంలో అందిందని కానీ ఆయన కేవలం ఒకే ఒక్క రోజు అసెంబ్లీకి హాజరయ్యారని నియోజకవర్గానికి ఒక్కరోజు కూడా వెళ్లలేదని ఏ ఒక్క ఓటరును కలవలేదని ఏనాడు ప్రజా సమస్య మీద మాట్లాడలేదని ఏ ఒక్క సమస్యను తీర్చిన దాఖలాలు లేవని, అందువల్ల కెసిఆర్ కు ఇచ్చిన అలవెన్స్ లను ఆయన నుంచి ప్రభుత్వం తిరిగి రాబట్టాలని, పనిచేయలేని ఎమ్మెల్యేలను రీ కాల్ చేయాలని ఆయన కోరారు.ప్రధాన ప్రతిపక్ష నాయకుడు అయ్యుండి ఏనాడు అసెంబ్లీకి వెళ్లలేకపోవడం విడ్డూరంగా ఉందని ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని ఓడిపోయినంత మాత్రాన ఫామ్ హౌస్ లో దాక్కోవడం ఏమిటి అని ఫామ్ హౌస్ లో ఆయన ఏం చేస్తుంటారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసు అని, సంవత్సర కాలంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మౌనంగా ఉండడం నేరంతో సమానం అని, తన కొడుకు బావమరిది రేవ్ పార్టీ గురించి మాత్రమే రాష్ట్ర డిజిపి కి ఫోన్ చేశారని ఒక ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చేయాల్సిన పని ఇదేనా అని ఆయన ప్రశ్నించారు కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్రరాజు వెంకట్ మైనారిటీ నాయకుడు ఎస్ కే జాని ఎం వెంకటమ్మ పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ రికార్డుల ఆకస్మికతనికి డిపిఓ నారాయణరెడ్డి



పెన్ పహాడ్ నవంబర్ 19 నిజం చెబుతాం:

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పంచాయతీ రికార్డులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి అనంతరం మరియు నాగుల పహాడ్ గ్రామపంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, తనిఖీలో భాగంగా నాగుల పహాడ్ గ్రామంలో గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు, ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద నిర్మాణం చేసిన అంగన్ వాడీ భవనంను పరిశీలించారు,మరియు అనంతరం గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్డి దినోత్సవం పురస్కరించుకొని చేపట్టిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంజీవ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రాజు, పంచాయతీ కార్యదర్శి దివ్యభారతి, క్షేత్ర సహాయకులు బేగం, ఆశ కార్యకర్తలు సబిత , జహంగీర్ బేగం,గ్రామపంచాయతీ సిబ్బంది వెంకన్న పాల్గొన్నారు.

## బూరుగడ్డ శ్రీ ఆంజనేయ స్వామికి అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ నవంబర్ 19 నిజం చెపుతాం

బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో

క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు నారికేళము, పులిహెూర వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును మంగళవారం సమయము ఉదయం 9-00 గంటలకు జరిగినది,

ఈ కార్యక్రమనికి సహకరించిన భక్తులు:- జనిగల శ్రీనివాస్ గౌడ్, చెవుగాని రాములు %ఽ% రవి దంపతులు, వేదుల రమేష్ దంపతులు, దుల్లూరు భాస్కరరావు %ఽ% రోహిన్ శర్మ దంపతులు, లిఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- తిపిరిశెట్టి హరీష్. కోలా కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, వేముల నరసింహారావు, పెనుబేల్లి హనుమంతరావు, మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు %ఽ% శ్రీనివాసచార్యులు, మరియు వెంకట సాయి, యరగాని పూర్ణ, వీరస్వామి, అనసూర్యమ్మ, అన్నపూర్ణ, తిరుపతమ్మ, నాగమణి, సరస్వతి, రాజ్యలక్ష్మి, అనుష, మరియు ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు,

## అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజా



అయ్యప్ప స్వాములు అయ్యప్ప భక్తులుఅందరూ ఆహ్వానితులే.

అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యుల .

నేరేడుచర్ల నవంబర్19 ( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో నూతన

శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం రోజున20. 11 .2024 నాడు మహా మండల పూజా కార్యక్రమం కలదు. ఉదయం 7.00 కి నగర సంకీర్తన

పాత రామాలయం నుండి కలశాల ఊరేగింపు కార్యక్రమం కలదు 8.00 కి హెూమం కలదు 10.30 కి పూజా కార్యక్రమం స్వామి వారి అభిషేకాలు కలవు. పూజా కార్యక్రమాల కలవు.అనంతరం అన్న వితరణ కార్యక్రమం కలదు. సాయంత్రం 6 గంటలకు అయ్యప్ప స్వామి ఊరేగింపు కార్యక్రమం కలదు. ప్రతి ఒక్కరూ పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించగలరని మనవి నేరేడుచర్ల పట్టణం,మండలంలోని అయ్యప్ప స్వాములు అందరూ హాజరు కావాలని ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప స్వామి గురు స్వాములు తెలిపా రు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్రను విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 19 (నిజం చెపుతాం) ప్రజా పాలన ద్వారా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఏడాది పూర్తి అగుచున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్,అదనపు కలక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లుతో కలిసి ఐ.డి.ఓ.సి ప్రాంగణం నుంచి ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పౌర సంబంధాల అధికారి, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ప్రజా పాలన ద్వారా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రజలకు ఆట పాట ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారులు నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు రోజుకు 3 ప్రోగ్రాంల చొప్పున 57 ప్రోగ్రాములు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కళా యాత్ర ఒక నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం కొనసాగుతుందని ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరిస్తుందన్నారు. అదేవిధంగా డిసెంబర్ 6వ తేదీన రాష్ట్ర సాంస్కృతిక శాఖ నుంచి అంతాదుల నాగరాజు కళా బృందం వనపర్తి జిల్లాలో భారీ కళా ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. గ్రామాల్లో, మండలాలు, మున్సిపాలిటీల్లో నిర్వహించే సాంస్కృతిక కళాయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం, డి.పి. ఒ సురేష్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, ఏఓ భాను ప్రకాష్, సంస్కృతిక శాఖ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు హెల్మెంట్ ధరించాలి

## - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 19 (నిజం చెపుతాం) మెన్స్ డే సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ చౌరస్తా దగ్గర ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్మెంట్ అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రేమ్ టైలర్ షాపులో రెండు జతలు బట్టలు కుట్టించుకున్న కొందరికి ఎస్పీ గారు చేతుల మీదుగా ఉచితంగా హెల్మెంట్ పంపిణీ చేశారు. అనపర్తికి చెందిన మన్యం పేద కుటుంబంలో పుట్టినప్పటికీ వృత్తిరీత్యా బతుకుతెరువు కోసం టైలరింగ్ వృత్తిలో జీవిస్తూ ఎదుటివారు క్షేమంగా ఉండాలని ఉద్దేశంతో స్ఫూర్తివంతమైన పని చేస్తున్నారు అని ఎస్పీ అన్నారు అనే టైలరు తన దగ్గర కనీసం రెండు జతల బట్టలు కుట్టించుకున్న హెల్మెంటు బహుకరించి ఆనవాయితీని అలవాటుగా అలవర్చుకున్నారు. వాహనం నడిపే వాహనం దారుడు సురక్షితంగా తన గమ్యానికి చేరేందుకు ఇలాంటి ప్రమాదం జరగకుండా ఉండాలని సదుద్దేశంతో హెల్మెట్లను అందజేస్తున్నారు అంతేకాకుండా ప్లాస్టిక్ వస్తువులను నివారించడంలో భాగంగా తన వంతు ప్రయత్నం గా ప్రేమ్ టైలర్ షాపు పేరు మీద హెల్మెంట్ అవగాహనపై ముద్రించిన కాటన్ బ్యాగులను పంపిణీ చేశారు. అనంతరం ప్రేమ్ టైలర్ మన్యం కూతురు బీటెక్ చదువుతున్న కుమారి,కావేరి తన హస్తకళ నైపుణ్యంతో ఎస్పీ చిత్రపటాన్ని పెన్సిల్ తో అద్భుతంగా గీసి ఎస్పీ కి కానుకగా బహుకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డుపై అడుగు పెడితే చాలు.. ప్రమాదం ఏ రూపంలో ముంచుకు వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నదని చిన్న నిర్లక్ష్యం సైతం భారీ మూల్యానికి దారి తీస్తుందని సుఖవంతమైన ప్రయాణానికి, వేగంగా గమ్యస్థానానికి చేర్చే వాహనాలు ప్రాణాలను సైతం గాల్లో దీపాల్లా మార్చేస్తున్నాయని, అయితే ప్రమాదాల నివారణకు, ప్రమాదాల నుంచి ప్రాణాలతో బయట పడేందుకు ఏర్పాటు చేసిన సాంకేతిక, రక్షణ వ్యవస్థలను సైతం వాహన చోదకులు తేలిగ్గా తీసుకోవడంతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం కంటే తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు. అలాగే చాలా ప్రమాదాల్లో మరణాల సంఖ్య పెరగడానికి హెల్మెంట్ పెట్టుకోకపోవడం, వాడకపోవడమే కారణమని తెలుస్తోంది. ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెంట్ పెట్టుకుంటే ప్రాణాలు కాపాడుకోవచ్చు. హెల్మెంట్ అన్ని సంధర్భాల్లో దానిని ధరించిన వారి ప్రాణాలను రక్షిస్తాయని చెప్పలేం, కానీ ఏ కాస్త అవకాశం దొరికినా వారిని ప్రాణాపాయం నుంచి బయటపడేసే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. వనపర్తి జిల్లా ప్రజలందరూ విధిగా హెల్మెంట్ ధరించి వాహనాలు నడిపి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి,వెంకటేశ్వరరావు వనపర్తి సీఐ, క్రిష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జలేంధర్ రెడ్డి, ట్రాఫిక్ ఏఎస్సై, నిరంజన్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రసిడెంట్, చిన్నమ్మ తామస్, సఖి సెంటర్ కార్యనిర్వాహకురాలు,కవిత, ప్రేమ్ టైలర్ మన్యం, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్లందరూ వరి కొనుగోళ్ల తీరును పర్యవేక్షించాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 19 (నిజం చెపుతాం)మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి తహసిల్దార్లతో ధాన్యం కొనుగోళ్ల అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ తహసిల్దార్లందరూ ప్రతిరోజు తమ మండల పరిధిలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మూడింటిని సందర్శించాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని సక్రమంగా నడుస్తుందా లేదా పర్యవేక్షణ చేయాలన్నారు. ధాన్యంలో ఉన్న తాలుని సక్రమంగా తొలగిస్తున్నారా లేదా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యంలో తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లు, సహా సరిపడు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు ఏర్పాటు చేయమని ఆదేశించడం జరిగిందని అవి ఉన్నాయా లేదా తనిఖీ చేయాలి అన్నారు.అదేవిధంగా తహసీల్దార్లు, ఆర్ఐ లు తమ మండల పరిధిలో ఉన్న మిల్లులను సందర్శించి అక్కడ ధాన్యం దింపుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయం పై ఫీడ్ బ్యాక్ ఇవ్వాలన్నారు. మిల్లర్లు ధాన్యం దింపుకున్న తర్వాత తప్పకుండా రసీదు పత్రాన్ని ఫోటో తీసి పిపిసికి పంపుతున్నారా లేదా తనిఖీ చేయాలన్నారు. వారు ఫోటో పంపితేనే రైతులకి సకాలంలో నగదు అందుతుందని, లేదంటే రైతులకు నగదు అందడంలో ఆలస్యం అవుతుందని చెప్పారు. కాబట్టి రైతులకు ఇబ్బంది కలగకుండా మిల్లులను సందర్శించి మిల్లర్లు ధాన్యం అన్లోడ్ చేసుకున్నట్లుగా రసీదు ఫోటో పంపుతున్నారా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు.వరి ధాన్యం మిల్లుకు పంపిన తర్వాత, అక్కడ అన్లోడ్ కాకపోతే ఎందుకు కాలేదో ఆరా తీయాలన్నారు.సమావేశంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం వై పీ రమేష్, తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## - ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 19 (నిజం చెపుతాం)గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండలానికి వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.గట్టు మండలానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు ( 7 లక్షల 49 వేల 500 వందల రూపాయలు) మంజూరైనది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీలు విజయ్, ప్రతాప్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు రామకృష్ణారెడ్డి, నాయకులు చక్రధర్ రావు రాధాకృష్ణ రెడ్డి, ఆలూరు రామయ్య శెట్టి, భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ సిద్దరామప్ప, గోవిందు, నరేందర్ నాయక్, నరేందర్ రెడ్డి, నర్సింహులు రామకృష్ణ నాయుడు, మధుసూదన్ రెడ్డి, తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తాగు నీరు,పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి...

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 19 (నిజం చెపుతాం)మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి తాగు నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మరుగుదొడ్లు లేని ఇల్లు ఉండకుండా చూడాలని, పేదలకు స్వచ్ఛ భారత్ కింద ఉచిత మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మరుగుదొడ్లు లేని ఇళ్ళు జిల్లాలో 365 గుర్తించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కలక్టర్ దృష్టికి తీసుకురాగా గుర్తించిన వాటికి వెంటనే మంజూరు చేసి యుద్ధప్రాతిపదికన కట్టించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని గ్రామ పంచాయతీలోని పాఠశాలలు,హెల్త్ సెంటర్ లు,అంగన్వాడి కేంద్రాల్లో, పంచాయతీ భవనాల్లో,గ్రామ మురుగు నీరు కాలువ చివరలో కమ్యూనిటీ ఇంకుడు గుంతలు చేయించాలని తద్వారా నీరు భూమిలో చేరి భూగర్భజలాలు పెంచేందుకు,దోహదపడుతుందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని 50 మైక్రాన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ అమ్మిన వారిపై జరిమాన విధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సేకరించిన తడి చెత్త నుండి సేంద్రియ ఎరువులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రాల్లో సామూహిక మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.తాగు నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎప్పటి కప్పుడు నీటి పరీక్షలు నిర్వహిస్తూ ప్రజలకు కలుషితం లేని స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పి.డి. డిఆర్డిఏ ఉమాదేవి, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీరు మేఘా రెడ్డి, డి.పి ఓ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డి.పి ఆర్. ఒ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు కల్పించాలని ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత



రేవల్లి మండలం రిపోర్టర్ 19(నిజం చెపుతాం) రేవల్లి మండల కేంద్రంలోఎమ్మార్వో కార్యాలయంలో ధర్మ సమాజ్ .పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 90% మంది బీసీ ,ఎస్సీ, ఎస్టి ఈ బీ సీ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు ఈ ఐదింటిని ప్రభుత్వమే కల్పించాలని మండల ఎమ్మార్వోకు వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల ధర్మ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్ల నాగరాజు మాట్లాడుతూ నిరుపేదలైన వారికి ప్రభుత్వమే ఆధ్యాత్మిక ఉచిత వైద్యాన్ని అందించాలని, అర్హతతో కూడిన ఉపాధి గౌరవమైన పని అందించాలని, ఇల్లు లేని వారికి 200 గజాల స్థలంలో నాలుగు గదులు ఇల్లును కట్టించి నిరుపేదలకు అందించాలని, ఒక ఎకరం నీటి సౌకర్యం కలిగిన భూమిని పేద ప్రజలకు అందించాలని,ఈ ఐదు అంశాల ద్వారానే ప్రజల మౌలిక మార్పు జరుగుతుందని, మాకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీలు వద్దు ఈ ఐదు గ్యారంటీలు అత్యవసరంగా అమలు చేయాలని, ధర్మ సమాజ్ పార్టీ ప్రభుత్వం ముందు డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఎల్ల స్వామి రేవల్లి మండల కార్యదర్శి ఎల్ల స్వామి, కోశాధికారి కురుమయ్య మహారాజ్ , మండల కమిటీ సభ్యులు శ్రీను సుల్తాన్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

# పాడి పశువుల పెంపకం లో తగు జాగ్రతలు తీసుకోవాలి

## - మండల పశువైద్యులు డా పి గణేష్



సంగా రెడ్డి న్యాల్కల్ నవంబర్ 19 నారాయణ ఖేడ్ ప్రతినిధి ( నిజం చెపుతాం )రైతులు పాడి పశువుల పెంపకం. పోషణ పట్ల తగు మెలుకువలు పాటించి లాబాలు పొందాలని న్యాల్కల్ మండల పశు వైద్యధికారి డా గణేష్ అన్నారు.మంగళవారం నాడు మండలం లోని ముంగి లో జిల్లా పశు ఘణాభివృద్ధి. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరం లో ఆయన పాల్గొని పశువులకు గర్భస్త పరీక్షలు నిర్వహించి చికత్సలు చేశారు.అవసరం అయిన వాటికి మందులు వేశారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు పశువులలో వచ్చే గర్భకోశ వ్యాదుల గురుంచి వాటి వాళ్ళ కలిగే నష్టాలు నివారణ గురుంచి అవగహన కలిపించారు. గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కారెడ్డి దూడల పోషణ వాటిలో వచ్చే వ్యాధులు నివారణ గురుంచి వివరించారు. రైతులు గోపాల మిత్ర సేవలు పొంది మేలు జాతి పశు సంపద పెంచాలని అన్నారు.కార్యక్రమంలో 18 పశువులకు గర్భస్త పరీక్షలు.8 పశువులకు సాధారణ చికిత్సలు.3 పశువులకు కృత్రిమ గర్భాదారణ టీకాలు.29 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో డా గణేష్. జె వి ఓ కిషన్రావ్.సూపర్ వైజర్ తుక్కా రెడ్డి.. వి ఏ లక్ష్మి.ఎం పి టి సి ఏ.నర్సింహా రెడ్డి. గోపాల మిత్రలు జనార్దన్ రెడ్డి. ధన్రాజ్. నాగప్ప. చంద్రయ్య.. ఊసేని. ఓ ఏస్ మాజీద్. గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# మల్యాల లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందుర్తి నవంబర్ 19(నిజం న్యూస్): చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు, వివిధ వ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఈ చెక్కులను పంపిణీ చేశారు, గ్రామంలో ఏడుగురికి 3,00,000 వేల రూపాయల చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షులు పత్తి పాక శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చంటి ప్రసాద్ ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈసారి శ్రీనివాస్, దొంగరి భూమయ్య, పొంచెట్టి వెంకటేష్,తిరుపతి,మల్లారపురాజయ్య ,చింతం జనార్ధన్ ,ఆర్సం దేవయ్,ప్రదీప్,కిష్టయ్య,నందు,బాబు,శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు పని చేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో నవంబర్ 19 (నిజం చెపుతాం)మంగళవారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వరి ధాన్యం కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు.కొనుగోలు కేంద్రాలకు ఇప్పటి వరకు ధాన్యం ఎంత, కొనుగోలు చేసి మిల్లులకు పంపిన ధాన్యం ఎంత, ధాన్యం అమ్మిన రైతులకు ఇప్పటి వరకు జరిగిన చెల్లింపులు ఎంత అని అధికారులను ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే నిబంధనలకు అనుగుణంగా తేమ శాతం ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, వెంటనే ఆన్లైన్ లో డాట ఎంట్రీ చేయించాలని సూచించారు. మిల్లర్ల నుండి రెండు రోజుల్లో తీసుకున్న ధాన్యానికి రశీదు తీసుకోవాలని సూచించారు. ఏదేని కారణం చేత మిల్లర్లు ధాన్యం దించుకోకుంటే వెంటనే సంబంధిత వ్యవసాయ విష్తిర్ణాధికారి వెళ్లి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో వరి తూర్పారబట్టనికి ఫ్యాన్ లు,టార్పలిన్ లు, గన్ని బ్యాగులు సరిపడ కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మ, సహకార సంఘాలు, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై తదితర అధికారులు సమన్వయంతో పని చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా, అమ్మిన ధాన్యానికి వెనువెంటనే డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, కో ఆపరేటివ్ అధికారి ప్రసాద్ రావు, డి.ఆర్డీఏ పి.డి ఉమాదేవి, డీపీయం అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 19 (నిజం చెబుతాం) బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ డిసెంబర్ 3న ఉదయం 11 గంటలకు గండిమైసమ్మ దగ్గర గల టిఆర్ఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి రానున్న నేపథ్యంలో మేడ్చల్ జిల్లాకు చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో వారు జిలా పార్టీ కార్యాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నలు మూలల నుండి పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా విభాగం నాయకురాళు –సభ్యులు, యువజన విభాగం నాయకులు–సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు–సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు , మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు..

# బుగ్గారం మండల కేంద్రం లో ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు



నవంబర్ 19 బుగ్గారం (నిజం చెప్తాం) జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా బుగ్గారం బస్టాండ్ ఆవరణలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం స్వీట్ల పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**- పాల్గొన్న రాష్ట్ర ఆగ్రో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్**



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం నవంబర్ 19 (నిజం చెపుతాం న్యూస్) కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో ఇంద్రగాంధీ 106వ జయంతి వేడుకల్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ల ఆధ్వర్యంలో ఇందిరా చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ గరిభి హటావో నినాదంతో ఇందిరా గాంధీ భారత దేశంలో సమూలమైనటువంటి మార్పులు తీసుకొచ్చి నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపడానికి పునాదులు వేసిందని అన్నారు. బ్యాంకులను జాతీయ చేయడమే కాకుండా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను అందించిన ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తూ సెక్యులర్ పదానికి నిజమైన నిర్వచనం ఇచ్చిన గొప్ప నాయకురాలని ఆయన కొనియాడారు.. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ కాలెక్, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నాయకులు చిన్న, నార్ల రవీందర్ , నియోజక వర్గ అధ్యక్షులు మధు , అఫ్రోజ్, కౌన్సిలర్లు రఫీక్, మోతిలాల్, అలీముద్దీన్ బాబా, నరసన్న, వాహబ్ ,షాహబ్ , రాయిస్ , వెంకన్న , కమ్రుద్దీన్ , కొట్టం గంగాధర్ , నార్ల ఉదయ్, గౌస్ ,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఇందిరగాంధీ జయంతి వేడుకలు...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ రోబో 19( నిజం చెబుతాం )ఉప్పల్ లో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరగాంధీజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా ఇందిర గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ఎం డి తోఫిక్ కంది ఆగి రెడ్డి,బొపన్నపల్లి సుధాకర్ రెడ్డి ,చెన్ రెడ్డి రఘపతి రెడ్డి ,కృష్ణ రెడ్డి,బజారు జగన్నాథ్ గౌడ్ వసునూరి ప్రకాష్ రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ ,లూకాస్ ,కొంపల్లి బాలరాజ్,హేచ్ ర్ మోహన్,జలీల్ పాషా,చిల్కానగర్ ,ఉప్పల్ ,హబ్సిగూడ ,నాచారం డివిజన్ అధ్యక్షులు మొల్కపల్లి రాజేష్ ముదిరాజ్ ,బాకారం లక్ష్మణ్, శ్రీకాంత్ గౌడ్ ,విజయ్ కుమార్, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి ,తుమ్మల దేవి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్ ,ఖాజా భాయ్ ప్యాట మురళి ముదిరాజ్, ఈగ అంజన్న ,పాశికంటి నాగరాజు, బొక్క సురేష్ ,ఉపేందర్ రెడ్డి ,సుంకు శేఖర్ రెడ్డి,వర్కాల మదన్ గౌడ్ ,అలుగుల అనీల్ కుమార్,నాగారం వెంకటేష్,జనగాం రామకృష్ణ,అల్వల భాస్కర్,తోకట రాజు,వెంకటేష్ సెట్,నవీన్ యాదవ్, కుమార్,జిత్తు, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,బీమోజీ రత్నం,పకీర్, బోడిగే మల్లేష్,తుమ్మల రాజేందర్ రెడ్డి,అన్వార్ పాషా,బాకారం అరుణ్ ఆఫ్జాల్ భాయ్, అఫ్రోజ్,రాజన్న,రాజి రెడ్డి,మార్తా ఉపేందర్ రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్,బుక్క సురేష్, నాగేశ్వర్ రావు, సుధాకర్,ముత్యాల బాబు,అలీమ్,మిట్టు,నాగమల్లయ్య, కాశీం, అంబికా,సంధ్యా రాణి,గాయత్రి, శోభ,సత్తన్న,భాస్కర్,షాగా శ్రీధర్,కాశమల్ల శంకర్, అశోక్, చింటూ. ప్రశాంత్ రెడ్డి,వాసు నాయక్, చింతకింది శ్రీనివాస్, సురేష్ యాదవ్,ఎంబి రాఘవేంద్ర ప్రసాద్ ,అజీజుద్దీన్ ,సాయికుమార్ ,బాబురావు సాయికిరణ్, నందన్ రాజ్, మహేందర్, శంకర్ ,అస్లం, ముక్తార్ సుభారెడ్డి, రాజేందర్ రెడ్డి, కుమార్,రఘుపతి రెడ్డి బజారు జగన్నాథ గౌడ్ కొంపల్లి బాలరాజ్ ముల్కంపల్లి రాజేష్ అమర్ సత్యం రాధాకృష్ణ కిరణ్ శంకర్ తూర్పాటి జంగయ్య జగదీష్ శ్రవణ్ కుమార్ టైల శ్రీను బాలాజీ రాము గౌడ్ పల్లె రమేష్ రామ గౌడ్ శేఖర్ పిట్టల సాయిలు అమరేశ్వరి గీత విజయ శోభ బండారి జజ్యోతి గారు,జంగయ్య, శ్రవణ్, జగదీశ్, సోను, కిరణ్, సాయిలు, రాముగౌడ్,సురేందర్,శేఖర్,తుంగ తిరుపతి, సంతోష్ రెడ్డి, క్రాంతి కిషోర్ రావేందర్ రెడ్డి, ఖాయం భాయ్,మహేష్ యాదవ్,రాఘవేంద్ర ప్రసాద్,ఎం డి జావీద్,సాయి,లక్ష్మి నారాయణ,విశాల్,జి. కృష్ణారెడ్డి గారు,హెచ్.ఆర్. మోహన్ గారు,వి. మహేష్ యాదవ్,నూతులు రాజు, ప్రకాశ్ రెడ్డి,క్రాంతి,చందు నాయక్,శరఫుద్దీన్ మోహమ్మద్, ఆజీమ్,మోహమ్మద్ యూసుఫ్,నర్సింగ్ రావు,,చలక నరేష్,మధుసూదన్ చారి,బాలరాజు,వెంకట్ రెడ్డి,అనిత,సోమ్ బాలమణి,రేణుక, సుశీలమ్మ, అశ్విని, నాని చిన్ని,భారత్అమ్మ,లీలావతిడివిజన్ యూత్, కాంగ్రెస్ ,ఎన్ఎస్ యుఐ,మహిళా కాంగ్రెస్ ,ఎస్ .సి .సెల్ ,బి.సి.సెల్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి నవంబర్ 19(నిజం చెపుతాం) నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామం లో గల మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ?? అనంతరం ఎమ్మెల్యే పాఠశాలను మొత్తం ఆవరణలో తరగతి గదులను పరిశీలించి శుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించడం జరిగింది ?? తరువాత 8వ తరగతి విద్యార్థుల క్లాస్ రూమ్ లోకి వెళ్లి వారికి గణిత శాస్త్రంలో విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు అడగడం జరిగింది దానికి గాను విద్యార్థులు సరైన సమాధానం చెప్పడం జరిగింది ఎమ్మెల్యే విద్యార్థులను మెచ్చుకున్నారు ?? తదనంతరం పాఠశాలలో భోజన వసతి తాగునీటి వసతి ఎలా ఉందో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నాను పాఠశాలలో ఉపాధ్యాయులు సరిగ్గా పాఠాలు బోధిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు శంకర్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యాదవ రెడ్డి,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,రాధ కిషన్ సెట్,రమేష్, కృష్ణ తాజా మాజీ ఎంపీటీసీ, శ్రీకాంత్ యువ నాయకుడు, శివ కుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# హరి హర క్షేత్రం చిల్కానగర్ దేవాలయ కమిటీ ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ గా దేవసాని బాలచందర్ నియామకం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 19 ( నిజం చెబుతాం) ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ లో ప్రాచీన చరిత్ర కలిగిన హరిహర క్షేత్రం' చిలుకేశ్వర దేవాలయానికి ఇటీవల నూతనంగా ఎన్నికైన దేవాలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 6 కోట్ల అంచనా వ్యయంతో హరి హర క్షేత్రాన్ని ప్రతిష్టాత్మకంగా పునర్నిర్మాణం చేస్తున్నారు. ఈ ఆలయాన్ని పూర్తిగా ప్రజల విరాళాలతో నిర్మిస్తున్నారు. ఆలయ నిర్మాణంలో ముఖ్యమైనటువంటి విభాగం నిధుల సేకరణకు సంబంధించిన ఫైనాన్స్ కమిటీకి కన్వీనర్ గా దేవసాని బాలచందర్ ని నియమించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి కృష్ణ తెలియజేశారు. దేవసాని బాలచందర్ గతంలో శ్రీరామ జన్మభూమి' రామాలయ నిర్మాణం కోసం అత్యధిక నిధులను సేకరించి అందరి మన్ననలను గైకొన్నారు. స్థానికంగా అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ చిల్కానగర్ లో జరిగే బోనాలు, బొడ్రాయి పండగ, ఆలయాల అభివృద్ధి, పరిరక్షణ కార్యక్రమాల్లో ముందున్నారు. చిల్కానగర్ ప్రాంతంలో గల అన్ని సామాజిక వర్గాల ప్రజలతో మరియు పరిసర ప్రాంత పారిశ్రామికవేత్తలతో సత్సంబంధాలను కలిగి ఉంటూ స్థానిక యువతతో కలిసి అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. వీరు ప్రస్తుతం ఉప్పల్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ గా పని చేస్తున్నారు.సుమారు 6 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న హరి హర క్షేత్రానికి నిధుల సమీకరణ కోసం ముఖ్య మైన ఫైనాన్స్ విభాగానికి కన్వీనర్ గా దేవసాని బాలచందర్ ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ కమిటీకి కన్వీనర్ గా ఎంపికైన దేవసాని బాలచందర్ మాట్లాడుతూ తనను దేవాలయ కమిటీ ఆర్థిక శాఖ కన్వీనర్ గా నియమించడం పట్ల ఆలయ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజల సహకారంతో పార్టీలకతీతంగా దేవాలయ పునర్నిర్మాణం కోసం అవసరమైన నిధులను తప్పకుండా సేకరిస్తామని తెలియజేశారు. ఈ నిధుల సేకరణ కార్యక్రమాలకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అభినందనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షులు బూరుగు రమేష్,అధ్యక్షులు దాసరి కృష్ణ,ఆలయ కమిటీ ప్రధాన సలహాదారులు పెద్దలు శంభు ప్రసాద్ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్, కోశాధికారి పంతంగి అమృతరావు, శ్రీ బోడ విద్యాసాగర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్వంచ విట్టల్, ఆడెపు అంజయ్య, శామీర్పేట చంద్రయ్య, సిద్దిరాజు, బలరాం, వాసు, సంగి



స్వామి యాదవ్, ఓర్సు శేఖర్, కావాలి నర్సింహ, పెందం నాగార్జున, మల్లేష్, చోటే మియా తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను కలిసి నియోజకవర్గ సమస్యల చర్చించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 19( నిజం చెబుతాం)మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు గారిని వారి కార్యాలయంలో కలిసిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ అనేక ప్రజాహిత విషయాలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది . జిల్లాలో ఉన్న అనేక ప్రైవేట్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్యం అందించటం లేదని వారికి తెలియజేశారు. ఆరోగ్యశ్రీ ఖచ్చితంగా అమలు జరిగే విధంగా ఆదేశాలు డిఎంహెచ్ఓ కి ఇవ్వాలని కోరారు , అనేక బస్తీలలో కొత్త అంగన్వాడీ లని ఏర్పాటు చేయడం కొరకు యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవాలని కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువచ్చారు. బలహీన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన జిల్లాలో అమలు నత్తనడక నడుస్తోందని అధికారులు శ్రద్ధ చూపకపోవడం ని వారి దృష్టికి తీసుకువచ్చారు . ప్రభుత్వం చాలా గొప్పగా చెప్తున్నా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకంగా జరగాలని. ఇండ్ల మంజూరు కాకముందే కొంతమంది ప్రైవేటు వ్యక్తులు దరఖాస్తులు ఎలా సేకరిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు అన్నిక్రాంతమవుతున్న పట్టించుకునే నాధుడు లేదని వారి దృష్టికి తీసుకెళ్లారు

# అంబర్పేట వాటర్ వర్క్స్ క్రికెట్ ఆడిన అంబర్పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: నవంబర్19( నిజం చెపుతాం) అంబర్ పెట్ డివిజన్ వాటర్ వర్క్స్ గ్రౌండ్ లో నిర్వహించిన బిలాల్ టైగర్స్ క్రికెట్ టోర్నమెంట్ నీ ప్రారంభించిన లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ లి ఈ సందర్భంగా కార్పొరేటర్ మొదటిరోజు క్రికెట్ టోర్నమెంట్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచినటువంటి వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందిఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ నీ నిర్వహిస్తున్న బిలాల్ టైగర్స్ నిర్వాహకులు సమీర్,ముక్రం,నవాజ్,సమీర్ పాషా లని అభినందిస్తూ వారిని సన్మానించడం జరిగింది, అలాగే క్రీడలు మానసికంగా,శారీరకంగా దృఢంగా, ఉండేందుకు తోడ్పడతాయని అలాగే రేపటి ఫైనల్ లో గెలిచిన వారికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్



అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, మైనార్టీ నాయకులు మోసిన్,మోహన్, శివ, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



జూబ్లీహిల్స్ నవంబర్ 19 (నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లోని ఎస్పీఆర్హిల్స్లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని కార్పొరేటర్ సిఎన్రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు జవహర్లాల్ నెహ్రూ నుండి సంక్రమించిన గాంధీ దార్శనిక నాయకత్వాన్ని దేశానికి ప్రయోజనం చేకూర్చే ఆమె మార్గదర్శక సంస్కరణలను కొనియాడారు పేదలు మహిళల అభ్యున్నతి కోసం గాంధీ యొక్క తిరుగులేని నిబద్ధత ప్రత్యేకంగా చేయబడింది సమాజంలోని ఈ విభాగాలను శక్తివంతం చేసేందుకు ఆమె చేసిన అవిశ్రాంత ప్రయత్నాలు శాశ్వతమైన వారసత్వాన్ని మిగిల్చాయి గాంధీ దేశానికి చేసిన అంకితభావాన్ని ప్రదర్శిస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులు సిఎన్రెడ్డి తో కలిసి నివాళు లర్పించారు ఈ పదునైన నివాళి భారతదేశ చరిత్ర అభివృద్ధిపై ఇందిరా గాంధీ యొక్క చెరగని ప్రభావాన్ని గుర్తు చేస్తుంది ఆమె చేసిన సేవలను ప్రతిబింబించడానికి మెరుగైన భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేయడానికి ఆమె పుట్టినరోజు సరైన సందర్భం.

# సుద్దపల్లి హనుమాన్ దేవాలయ గుడి పునర్నిర్మాణానికి విరాళం

**- కొల్కులపల్లి మాజీ సర్పంచ్ బట్టు అనురాధ కిషన్ రెడ్డి..**

మాద్గుల నవంబర్ 19 (నిజం చెపుతాం): మాద్గుల మండలంలోని సుద్దపల్లి హనుమాన్ దేవాలయ గుడి పునర్నిర్మాణానికి కోల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ బట్టు అనురాధ కిషన్ రెడ్డి 51 వేల రూపాయలు గుడి పునర్నిర్మాణ కమిటీకి మంగళవారం అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.విరాళం అందజేసిన బట్టు అనురాధ కిషన్ రెడ్డికి గ్రామస్తులు,గుడి పునర్నిర్మాణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ శ్రీను, రాఘవులు, బిక్షం, శ్రీను,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కాలభైరవ ఆలయంలో కార్తిక మాస ఉత్సవం 18వ రోజు ఆకాశ దీపాలంకరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 19 ( నిజం చెబుతాం ) ఉప్పల్ భగయత్ హెచ్ఎండిఏ లేఔట్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో కార్తీక మాస మహోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన18 వ రోజు ఆకాశదీపాలంకరణ పూజలు అశేష భక్తుల మధ్యన జరుపుకున్నారు, ఆలయ అర్చకులు రామకృష్ణారావు ఆకాశదీపం అలంకరణ చేసి పూజలు చేసిన అనంతరం కాలభైరవ స్వామి లో పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు, ఈ కార్యక్రమంలో భక్తులకు ఆశీస్సులు అందించారు, అశేష భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఈ పూజలలో పాల్గొన్నారు,




# హఫీజ్ పేట్ లో ఘనంగా ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు







శేర్లింగంపల్లి కొండపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ మంగళవారం 19( నిజం చెపుతాం న్యూస్ ) భారత ఉక్కు మహిళ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈరోజు హఫీజ్ పేట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీమతి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బర్త్డే కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు వారి సేవలు కొనియాడిన మహమ్మద్ బషీరుద్దీన్ ఏఐపీసీ మెంబర్ అఫ్ తెలంగాణ మాట్లాడుతూ 1966 జనవరి 24 మొదటిసారిగా ప్రధానమంత్రి బాధ్యతలను స్వీకరించి దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించారు నేటి వరకు కూడా మరో మహిళ ఆ స్థానాన్ని చేపట్టలేదు అన్నారు ఆమె ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన కొత్తలోనే అధికార యంత్రాంగంలో విప్లవాత్మకమైన మార్పు తీసుకురాబోతున్నట్లుగా ప్రకటించింది పద్ధతులకు స్వస్తి చెప్పి దేశంలో పేదరిక నిర్మూలన కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎనలేని కృషి చేశారని బషీరుద్దీన్ అన్నారు పేదల గుడిసెలను ఇల్లుగా చేసి పెద్దల బ్యాంకులను పేదల పరం చేసి దేశ ఆర్థిక రక్షణ వ్యవస్థను బలో పేతం చేసి హరిత విప్లవం పేదరిక నిర్మూలనకై కృషి చేసిన భారతదేశ మహిళా ప్రధాని భారత రత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ అని అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ ఉద్దీన్ ఏఐపీసీ మెంబర్, షేక్ ఖాజా పాషా రంగారెడ్డి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ బి. గోపాల్ నాయక్ 104 డివిజన్ వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ అల్లాద్దీన్ ఏఐపీసీ మెంబర్, అబ్దుల్ అహ్వద్ సోషల్ వర్కర్, మహమ్మద్ మసీ, మహమ్మద్ జావేద్, మిర్జా అక్బర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి..

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు**



శేరిలింగంపల్లి, నవంబర్ 19 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల పిజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ అసోసియేషన్ టీం స్పిరిట్ 2024-25 మండల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థినులకు కార్పొరేటర్ మెడల్స్, షిల్డ్ లను బహుకరించారు. ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ని శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, శారీరకంగా బాగుంటేనే పిల్లలు మానసికంగా రాణిస్తారని స్పోర్ట్స్ మీట్ యొక్క ముఖ్య ఉద్దేశం అదే అన్నారు. కష్టపడి చదివి తల్లితండ్రుల కలలు నిజం చేయాలని రాష్ట్రానికి తల్లితండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల్ లెవెల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ మారోజు ఆచార్య, శ్రీనివాస్ శంకర్, అబ్దుల్ రెహ్మాన్, డాక్టర్ అనిల్ కుమార్, లయన్ డాక్టర్ వెంకటేశ్వరావు, పవన్ కుమార్, ఎన్ ఎస్ రావు, భీష్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇక్బాల్, చైతన్య, త్రిమూర్తులు మరియు తదితర స్కూల్ టీచర్స్ %ఉ% స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# చిమ్మ చీకట్లను పారద్రోలేందుకు కృషి...

### - కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి

రామగుండం నవంబర్ 19. (నిజం చెపుతాం)రామగుండంలో చిమ్మ చీకట్లను పారద్రోలేందుకు కృషి చేస్తున్న,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి వెల్లడించారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధానమైన రహదారులలో వీధి లైట్లు సరిగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు స్పందించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ యాజమాన్యాన్ని వీధిలైట్లు కావాలని కోరగా.. ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ సీజీఎం ఉదయ్ రాజ్ హన్స, హెచ్ఆర్, అధికారి ఉదయ్ దాదాపుగా 11 లక్షల 55 వేల విలువగల 340 వీధిలైట్లను, (90వాట్స్) స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,మున్సిపల్ అధికారులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ...గడచిన పదేళ్లలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజల సమస్యలను పక్కనపెట్టి, కేవలం దందాలకు, దోపిడీలకు,అరాచకాలకు మాత్రమే పని చేస్తూ.. పరిపాలన చేయడం వల్ల విజ్ఞులైన రామగుండం ప్రజలు వారిని చిత్తు,చిత్తుగా ఓడించడమే కాక, దాదాపుగా గత 30 సంవత్సరాలుగా రామగుండం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ..తన శక్తి మేర ప్రజా అవసరాలను తీరుస్తూ రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కేవలం రాజ్ ఠాకూర్ తోనే సాధ్యమని నమ్మి, భారీ మెజారిటీతో గెలిపించడం జరిగింది. గెలిచిన నాటినుండి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజా పాలన కొనసాగిస్తూ.. ప్రజా అవసరాలకై పాటుపడుతూ,ఇక్కడి స్థానిక పరిశ్రమల డిఎంఎఫ్టి సిఎస్ఆర్ తదితర నిధులను వారి బాధ్యతగా నియోజకవర్గానికి అందించాలని,అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పదేపదే వారికి సూచించగా, గతంలో ఆర్ ఎఫ్ సి ఎల్ కంపెనీ యాజమాన్యం దాదాపుగా 5 లక్షల విలువచేసే వీధిలైట్లను అందించడంతోపాటు,



దాదాపుగా 11 లక్షల 55వేల రూపాయల విలువగల 340 వీధిలైట్లను అందించి ఈ ప్రాంత అభివృద్ధికి వారు సహకరిస్తున్న తీరుకు,కాంగ్రెస్ పార్టీ పక్షాన వారికి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు, గడిచిన 10 ఏళ్లలో రామగుండం అభివృద్ధికై ఇక్కడి పరిశ్రమల సహకారం,భాగస్వామ్యం తీసుకురావడంలో విఫలమైన బీఆర్ఎస్ నాయకులు నేడు జరుగుతున్న, అభివృద్ధి కార్యక్రమాలను చూసి జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ పై,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్,పై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని పలుచన చేయడానికి కొన్ని తప్పుడు అనాలోచిత,అజ్ఞానపు, అనవసరపు మాటలు మాట్లాడుతున్న తీరును ప్రజలందరూ గమనిస్తున్నారని,ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని,విమర్శిస్తే ఆకాశం మీద ఉమ్మి వేసినట్టేనని, ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే, ప్రజలే వారిని ఎక్కడికక్కడ నిలదీసి జరుగుతున్న అభివృద్ధిని వారికి వివరిస్తారని,ఇకనైనా వారు పద్ధతిని మార్చుకోవాలని



హెచ్చరించడంతోపాటు,ఎన్టిపిసి ఏ టైప్ గేట్ నుండి గౌతమ్ నగర్ సెంటర్ వరకు వీధిలైట్లు లేక ఎంతోమంది ప్రమాదాలకు గురై చనిపోయిన సంఘటనలు కూడా అనేకం.అలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ఉండేలా రామగుండం ఎమ్మెల్యే,ఆర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యంతో చర్చించి, ఆ పనులు త్వరగా జరిగేలా ఆదేశాలు ఇవ్వగా,పనులు ప్రారంభమై పిల్లర్ల వరకు పూర్తి అయ్యాయని అతి త్వరలోనే పూర్తిస్థాయిలో పనులు జరిగి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరుగుతుందని, అభివృద్ధిపై తప్పుడు విమర్శలు చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు ఒకసారి అక్కడికి వెళ్లి జరుగుతున్న అభివృద్ధి పనులను చూడాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు,మహిళా విభాగం నాయకురాలు, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు,మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## మట్టిలో మాణిక్యం ఆదర్శ పాఠశాల విద్యార్థిని



మహబూబాబాద్(19) నిజం న్యూస్ రిపోర్టర్ నరసింహుల పేట నర్సింహులపేట మండల కేంద్రం ఆదర్శ పాఠశాలలో బైపిసి ఫస్ట్ ఇయర్ చదువుతున్న కైత కేజియా, %ూ+ఖీ×% అండర్ 19 తైక్వాండో స్టేట్ లెవెల్ కాంపిటీషన్ 16.11.2024 నుండి 18.11.2024 వరకు సంగారెడ్డి డిస్ట్రిక్ట్ సదాశివపేటలో జరిగినటువంటి టోర్నమెంట్లో ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున అత్యుత్తమైన ప్రతిభ కనబరిచి బ్రోంజ్ మెడల్ విజేతగా నిలిచిన విద్యార్థిని, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి మరియు టీచర్స్ అభినందించారు. అదేవిధంగా స్పోర్ట్స్ పరంగా ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామని విద్యార్థులకి తెలియజేశారు, విజయాన్ని సాధించడానికి పరోక్షంగా కృషిచేసిన స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీను ను ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ అభినందించారు.

## అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత ఎక్స్గ్రేషియా చెక్ అందజేత



రామగుండం నవంబర్ 19. (నిజం చెపుతా%శీ%) పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. లక్ష్మి నారాయణ హెచ్ సీ 1583 అనారోగ్యంతో మరణించగా,ఆయన భార్య శంకరమ్మ కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000 రూ.చెక్కును రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజీ),తన కార్యాలయం లో వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించి హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ, అడిగి తెలుసుకోవడంతో పాటు,వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ.. అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు.పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు,వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,సూపరిండెంట్ సంధ్య,జూనియర్ అసిస్టెంట్ నజియా ఇరమ్ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా స్త్రీ శక్తి దివాస్ వేడుకలు




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) నవంబర్ 19: భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని ఆదర్శ పాఠశాలలో స్త్రీ శక్తి దివాస్ వేడుకలు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) చిట్యాల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రాంత కార్య సమితి సభ్యుడు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో, స్త్రీ శక్తి దివాస్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి మరియు చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ మహిళలు చదువులు, క్రీడలు, రాజకీయాలు, అన్ని రంగాల్లో రాణించాలని ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకొని మానసిక ధైర్యంతో శారీరక దృఢత్వంతో ముందుకు సాగుతూ సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ఈ దేశంలో జరుగుతున్న మహిళలపై దాడుల పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తూ, సమాజమే మనకు మనమే రక్షణగా నిలవాలని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలు, రాష్ట్రస్థాయి క్రీడాకారులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు తమ ప్రభుత్వం ద్వారా అన్ని రకాల వసతులు అందేలా ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్తామని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభిగ్న,వితిష్ రాకేష్,సన్నీ కృష్ణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘ ఆధ్వర్యంలో.. ఇందిరా గాంధీ జయంతి వేడుకలు




రామగుండం నవంబర్ 19 (నిజం చెపుతాం) ఆర్ జీ -వన్ జనక్ భవన్ లో హరిత విప్లవం పేదరిక నిర్మూలనకై ,కృషిచేసిన భారతదేశ మొదటి తొలి ప్రధాని భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా.. వారికి ఐ ఎన్ టి యు సి , కార్మిక సంఘం పక్షాన ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం కృష్ణ, జనగాం శ్రీనివాస్ గౌడ్, నాయకులు అరగంటి కృష్ణ ,వెల్తురు సత్యనారాయణ, ఎండి అల్లావుద్దీన్, గడ్డం వెంకటేశ్వర్లు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆలేరు గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ను ఆకస్మిక సందర్శన.

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్19, (నిజం న్యూస్)నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆలేరు గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మంగళవారం డాక్టర్ మురళీధర్ ఆకస్మికంగా సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు అందజేయడమే కాకుండా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో వేచి ఉన్న రోగులను పరీక్షించి వారికి మందులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాలను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఆబా కార్డులను 100% పూర్తి చేయాలని, గర్భిణీ స్త్రీలను 12 వారాల లోపే నమోదు చేసుకొని వారి యొక్క మొదటి రెండు పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర




వైద్యాధికారి చేత, మూడవ నాలుగవ పరీక్షలను గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోని గైనకాలజిస్టచేత పరీక్షలకు తీసుకువెళ్లాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆలేరు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సిబ్బంది పాల్గొన్నారు.

## జయముఖి లో రక్తదాన శిబిరం




నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 19(నిజం న్యూస్ ) స్థానిక జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రోజున నేషనల్ సర్వీస్ స్కీం మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులచే రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 250 విద్యార్థులు రక్తం దానం చేసారని కళాశాల యాజమాన్యం చెంద్రశేఖర్ గారు పత్రిక ప్రకటన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి . జానకి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చు అని రక్తదానంతో మరొకరికి ప్రాణదానమని మరియు విద్యార్థి దశలో రక్త అవగాహనా పెంచుకోవాలని తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి . శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ విద్యార్థులు సేవ చేసే లక్షణాలను అలవార్చుకొని అన్ని దానల్లో రక్త దానం గొప్ప దానం అని తెలిపారు.రక్త దానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను కళాశాల ప్రిన్సిపాల్ మరియు డాక్టర్ కిషన్ అందించారు.ఈ కార్యక్రమం లో కళాశాల యాజమాన్యం శ్రీ చంద్రశేఖర్ , కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్, జానకి,వైస్ ప్రిన్సిపాల్,శ్రీనివాసరావు , డీన్ అఫ్ అకాడమిక్ హమీద్ పాషా, వివిధ విభాగల ఆధిపతులు డాక్టర్ జోస్ మెర్రి, డాక్టర్ గౌతమి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ జవహర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్, సందీప్, సతీష్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా గంగా రజినీ ప్రియ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

చెన్నారావుపేట్ రిపోర్టర్ నవంబర్ 19(నిజం చెపుతాము )హైదరాబాద్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మంగళవారం గంగా రజినీ ప్రియ రెడ్డి కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలుగా నియమించిన జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ కు మరియు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రియ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. అధికారుల్లో జవాబుదారితనం కొరవడిందన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చన్నారు. ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. కమిషన్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటుందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం



చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును నిరాకరించే అధికారం ప్రభుత్వ వ్యవస్థలో ఏ శాఖ, అధికారికి లేదన్నారు. సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, బత్తుల మహేష్ గౌడ్, కట్ట యాదగిరి ముదిరాజ్,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

### - జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.
### - డిసెంబర్ -7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19,( నిజం న్యూస్)ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కే.వీరబ్రహ్మాచారి, లు ప్రారంభించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024 జిల్లాలోనిమహబూబాబాద్,మరిపెడ,డోర్నకల్,తొర్రూరు మున్సిపాలిటీలు, 18 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై టీం లీడర్లు గిద్దె రాంనరసయ్య, బండ వెంకన్న, రవీందర్ గౌడ్, నేతృత్వంలో ప్రచారం చేయనున్నారు. మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలునిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, డి సి ఓ వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డేబోయిన శ్రీనివాస్, డిహెచ్ఓ మరియన్న, డీఏవో విజయనిర్మల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు భారతీయ జనతా పార్టీలో పెద్దపీట

### - జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట టౌన్ రిపోర్టర్ నవంబర్ 19(నిజం న్యూస్ )ఖానాపురం మండల అధ్యక్షుడు ఆబోతు రాజు యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఖానాపురం మండలం గొల్లగూడెం తండా నుండి లవన్ నాయక్ ఆధ్వర్యంలో పూల్ సింగ్, బన్నీ, అజిత్, లోకేష్, గణేష్, కుమార్, సురేష్, సతీష్, మోహన్, వంశీ మరియు సుభాష్, అలాగే విరితో పాటు ఇంకా 25 మంది జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకొని బిజెపి పార్టీలోకి చేరడం జరిగిందిఈ కార్యక్రమంలో రాణా ప్రతాప్ రెడ్డి గారు యువతకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి, రాష్ట్రం జిల్లా మరియు నర్సంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు చూసి ఆకర్షితులై యువత భారతీయ జనతా పార్టీ వైపు రావడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు భారతీయ జనతా పార్టీలో ప్రాధాన్యత కల్పించి వార్డ్ మెంబర్లుగా, సర్పంచులుగా, జడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా, పోటీ చేసే అవకాశం కల్పించి మెజార్టీ స్థానాలను గెలిచి రాష్ట్ర ప్రభుత్వ అసమర్థమైన పాలనపై, ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రభుత్వ పనితీరుపై, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుపై



ప్రజల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నింస్తామని తెలియచేశారు. ఈ చేరికల కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, పార్లమెంటు కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పొదిల్ల రామచందర్, తవుటు రమేష్, ఖానాపురం మండల నాయకులు రాధారపు అశోక్, సహదేవ్, మల్లారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విగ్నేష్ గౌడ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, యువ మోర్చా మండల చెన్నారావుపేట మండల అధ్యక్షులు కొనకటి నవీన్ రెడ్డి, మరియు పార్టీ నాయకులు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖని చౌరస్తాలో క్వాటర్ల కూల్చివేతను నిలిపివేయాలి

### - హెచ్ ఎం ఎస్, ఐ ఎఫ్ టి యు.టి ఎస్ యు ఎస్. ఏఐఎఫ్టీయూ



రామగుండం నవంబర్ 19. (నిజం చెపుతాం)గోదావరిఖని హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి,రియాజ్ అహ్మద్,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ,తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కామరగట్టయ్య ఏఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి రాములు వ ూ ట్లా డ ు త ూ . . . గోదావరిఖనిలో అభివృద్ధి పేరిట రోడ్లు వెడల్పు కార్యక్రమానికి పూనుకున్న సింగరేణి యాజమాన్యం.ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా క్వాటర్లను తొలగించడం సరియైనటువంటిది కాదన్నారు. కార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి,కార్మికుల అభిప్రాయం మేరకు వారికి సంతృప్తికరంగా కార్యక్రమం చేపట్టాలని అన్నారు.కార్మిక సంఘాలు కార్మికులకు అండగా నిలబడాలని సింగరేణి యజమాన్యం అనుసరిస్తున్న ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకించాలని అన్నారు.సింగరేణి యాజమాన్యం పునర్ ఆలోచించి అందరికి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సమావేశంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు నాయకులు జక్కుల నారాయణ,ఈ నరేష్,ఆంజనేయులు,కృష్ణ ప్రసాద్,రత్నకుమార్, కుమార్.తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై పోలీసులు కొరడా

**- అక్రమంగా ఇసుక తరలిస్తున్న 12, అందులో మూడు ఇంటిముందు పెట్టుకున్న బండ్లను తీసుకొచ్చిన వైనం**
**- మరో పక్క నడుస్తున్న చూసి వెళ్తున్న అధికారులు, దొరికిన వారే సమాచారం ఇవ్వడంతో టాక్టర్లకు ముజాహిద్ పురం లో నడుస్తున్న ట్రాక్టర్లకు అధికారులు ఎక్కడ ఉన్నారు ఏం చేస్తున్నారు తెలియపరుస్తున్న ఓనర్లు**
**- జోరుగా నడుస్తున్న మాఫియా రహదారిపై తిరిగే బండి తిరుగుతున్న చూసి చూడనట్టుగా అధికారులు**

తిరుమలాయపాలెం నవంబర్ 19 నిజం చెప్పుతాం న్యూస్,,తిరుమలాయపాలెం మండల పరిధి లోని ఇసుక ను





అక్రమంగా రవాణా చేస్తున్న 12 ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి మండల పరిధిలోని కాకరవాయి సుద్దవాగు తండా ముజాహిత్‌పురం పడమటి తండా గ్రామాలలోని ఆకేరు వాగులు నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇసుక బకాసురులపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై పేర్కొన్నారు. వ్యవసాయ పనుల కోసం సబ్సిడీలో తీసుకున్న ట్రాక్టర్ లు వ్యవసాయ పనులు మినహా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ పట్టుబడితే అ ట్రాక్టర్లు సీజ్ చేసి వాటియొక్క సబ్సిడీ రద్దు చేయుటకోసం సిపార్సు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణాపై తరచు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుదన్నారు. మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొని,ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని ఇసుక రవాణానాకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధం ఉన్న వ్యక్తుల పై చర్యలు తప్పవని హెచ్చరించరు.ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు



శేర్లింగంపల్లి మాదాపూర్ డివిజన్ న్యూ హఫీజ్ పేట్ ఆదిత్య నగర్ మంగళవారం 19 ( నిజం చెపుతా%శీ% న్యూస్ )ఆదిత్య నగర్ ప్రెసిడెంట్ సయ్యద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధి శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో జగ్రిపాటి జయపాల్ మహిపాల్ యాదవ్, రఘునందన్, మహమ్మద్ సాబీర్, సయ్యద్ సాబీర్ వాటర్, మహమ్మద్ అమీర్, మహమ్మద్ మోసిన్ తదితర నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఆశ వర్కర్లకు జీతాలు పెంచాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేసిన ఆశ వర్కర్స్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: నవంబర్ 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయంని మర్యాద పూర్వకంగా కలిసి వైద్య ఆరోగ్యశాఖలో గత 18 సంవత్సరాలుగా ప్రజలకి వైద్య ఆరోగ్య మధ్య వారసులుగా పని చేస్తున్నామని డిపార్ట్మెంట్ చెప్పిన ప్రతి పని చేస్తున్నామని రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రతి ఆశా వర్కర్ సుమారుగా ఎనిమిది గంటలు పని చేస్తున్నామని పారితోషకం 9750 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా జీతాలు పెంచడం లేదు అని పెద్ద జీతాలు తీసుకునే వారికి డి ఏ లాంటి సౌకర్యం కలిగిస్తున్నారని మాకు ఎటువంటి డి ఏ లు వర్తింప చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్టు 18000 రూపాయలు జీతం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న ఈ క్రింది సమస్యలను పరిష్కరించాలని మరి ఆ సమస్యలను జీతాల పెరుగుదలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆశా వర్కర్లకి ప్రభుత్వ పథకాలు ఆశా వర్కర్లకి వర్తింపచేయాలని గతంలో ఇచ్చిన మొబైల్స్ ప్లేసులో కొత్తవి ఇప్పించాలని నాణ్యమైన యూనిఫామ్ ను ఇప్పించాలని ఎమ్మెల్యే కి వినతి పత్రాన్ని అందజేసిన ఆశ వర్కర్ సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆశా వర్కర్ల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు తెలియజేస్తామని ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని పాయం వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# నేరాలను నియంత్రణ, చేదించడం లో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**- నూతనంగా ఏర్పాటు చేసిన సీ సి కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాచలం నవంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా/పాల్వంచ, నవంబర్ 19, (నేటి మన దేశమ్), జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఇందులో భాగంగా పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 43 సీసీ కెమెరాల ను అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేసిన కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో మరియు నేరాలు ఛేదించడం లో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని అన్నారు. జిల్లాలో ఇప్పటికే సీసీ కెమెరాలు సహాయంతో చాలా నేరాలను ఛేదించడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలుచేపడుతున్నామని తెలియజేసారు.అనంతరం పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి అక్కడ నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషిచేయాలనిసూచించారు.ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు అండగా ఉండాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలోనిరౌడీ.షీటర్లు,సమస్యాత్మక వ్యక్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలనితెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకుని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీఐ వినయ్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు సుమన్, రాఘవయ్య,జీవన్ రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు




భద్రాచలం నవంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు భారత దేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులు రత్నం రమాకాంత్ మాట్లాడుతూమహిళా శక్తికి మార్గదర్శిగా నిలిచిన మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ,పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో చట్టాలను తెచ్చి వారికి బాటలువేసిన ఇందిరా గాంధీ,107 వ జయంతి సందర్భంగా. మంగళవారం దేశవ్యాప్తంగా వారి సేవలను,ఆ కుటుంబం చేసిన త్యాగాలనుగుర్తుచేసుకుంటున్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియను మొదలు పెడుతున్న విషయాన్ని గుర్తు చేశారు.గతంలో ఇందిరమ్మ పేరుమీద ఏ పథకం ప్రారంభించినా కూడా పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే విజయవంతం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, అరికెల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చెగోండి శ్రీనివాస్, మామిడి పుల్లారావు, కాపుల శ్రీను, తాంబళ్ల కృష్ణార్జున రావు, యూత్ నాయకులు పుల్లగిరి నాగేంద్ర, జమిర్, మహిళలు మానే కమల, కేతినేని లలిత, బోడ మణి, సత్యావణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీటీసీ సర్పంచ్



**- గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.**

భద్రాచలం నవంబర్ 19 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ఈ.ప్రేమ్ సాగర్ ని,గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ,మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ. ప్రేమ్ సాగర్,కూనవరం మండలంలో ఎంపీడీవోగావిధులు,నిర్వహిస్తుండగా ప్రస్తుతం ఎటుపాక మండలం ఎంపీడీవో గా పూర్తిస్థాయి బాధ్యతలను చేపట్టియున్నారు ఎటపాక మండలంలో ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో రూపుమాపిమండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తల వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి,పురుషోత్తపట్నం సర్పంచ్,బుద్ధా ఆదినారాయణ, పాల్గొన్నారు.

# భారతరత్న ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

భద్రాచలంనవంబర్ 19 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత రత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్రిడ్జి రోడ్డు లోని ఇందిరా గాంధీ విగ్రహంవద్దఏర్పాటుచేసినటువంటి నివాళి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులుమరియు.తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ముఖ్య అతిథిగా హాజరై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అప్పటి భారతదేశ వ్యవస్థను, ఆర్థికంగా స్థిమితపరిచి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా ప్రభుత్వంగా మలిచి ఈ దేశానికి ఆదర్శంగా నిలిచి, ప్రజల ఆదరభిమానాలు ధనించిన ఇందిరా గాంధీ,ఈ భారత దేశంలో జన్మించటం మనందరి అదృష్టమని ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య,



పునరుద్ఘాటించారు.ఈ,కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భద్రాచలం నియోజకవర్గం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 4 జరిగే.ఎన్.ఏ.ఎస్ ఎగ్జామ్స్ కి విద్యార్థులను సిద్ధపరచాలి

**- టి.రమ,మండల విద్యాశాఖధికారి,**

భద్రాచలం నవంబర్ 19 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోమండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జగదీష్ కాలనీభద్రాచలాన్ని,సందర్శించడమైనది.ప్రార్థన సమయానికి హాజరైన మండల విద్యాశాఖ అధికారి తరగతులను పరిశీలించడమైనది. విద్యార్థుల నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్ పరిశీలించడం జరిగింది. ఉపాధ్యాయుల యొక్క తరగతి బోధనను కూడా పరిశీలించడం జరిగింది. విద్యార్థులను చదివించడం మరియు రాయించడం చేసినారు.అనంతరం ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించి జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో.ఎఫ్.ఎల్.ఎన్.లో ప్రధాన సామర్థ్యమైన,రాయడ%శీ%. అభివృద్ధి పరచడానికి అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అందజేసిన నోట్స్ లను క్రమం తప్పకుండా ఉపాధ్యాయులు విద్యార్థులతో రాయించాలని, డిసెంబర్ 4న జరిగే ఎన్.ఏ.ఎస్.రీక్షకు




ప్రాక్టీస్ పేపర్ల ద్వారా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని 3,6 తరగతుల ఉపాధ్యాయులకు సూచించారు. ఏ.ఎఫ్.1,ఎఫ్.ఎ2,ఎస్.ఏ.1 విద్యార్థుల మార్కుల ప్రగతికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాలుగు హాస్టల్ల వార్డెన్ ఎక్కడుంటున్నారో తేల్చాలి అధికారులు

**- అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: నవంబర్ 19 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వసతి గృహాల్లో మెనూ పాటించడం లేదు సరైన సౌకర్యాలు విద్యార్థులకు అందించడం లేదు నాలుగు హాస్టళ్లకు ఒక్కళ్ళే వార్డెన్ ఇంచార్జ్ ఉండటం తోటి అక్కడున్న ఇక్కడున్నా అని కాలం వెళ్లబుచ్చుతున్నారు దయచేసి విద్యార్థుల్ని మాయ చేసి మభ్యపెట్టి కాలం వెళ్లబుచ్చుతున్న వసతి గృహ సంక్షేమ అధికారిని బాధ్యతల నుంచి తొలగించాలని, అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తూన్నాం మణుగూరు పట్టణంలోని నాలుగు బాలిక హాస్టల్లో వసతి గృహాలకు ఇంచార్జ్ వార్డెన్ గా పనిచేస్తున్నవారు ఫోర్త్ క్లాస్ నుంచి వచ్చి విధులు నిర్వహిస్తున్నారు వారు విధులు పట్ల అనేక రకాలుగా అలసటత్వం వ్యవహరిస్తూ ఉన్నారు సమయపాలన పాటించడం లేదు మెనూ అమలు చేయడం లేదు కాస్మోర్టిక్స్ ఇవ్వటం లేదు పరుపులు అన్నీ కూడా మాయమయ్యాయి విద్యార్థులకు అందవలసిన ఏది కూడా




విద్యార్థుల రానీకుండా చేస్తున్నారు కావున తక్షణమే పై అధికారులు తగిన స్థాయిలో విచారణ నిర్వహించి విద్యార్థులకు అమలవుతున్న మెనూ వివరాలను సేకరించి విద్యార్థులను కాపాడాలని వాళ్ళు ఎవరికన్నా చెప్తే భయభ్రాంతులకు గురిచేసి చెప్పకుండా ఉంచుతున్నారు అధికారులు దృష్టి పెట్టాలని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తూన్నాం

# ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

**- గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి**
**- సిఐటియు మణుగూరు కమిటీ ఆధ్వర్యంలో**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ నవంబర్ 19(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సీఐటీయూ మణుగూరు కమిటీ ఆధ్వర్యంలో డిపో ముందు నిరసన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాస్ మాట్లాడుతూ. 2019 డిసెంబర్ నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న అంశాలను వెత్తేయాలని తక్షణమే గుర్తించి సంఘం ఎన్నికల నిర్వహించాలని ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాల




భాగ్య సంఘం కల్పించాలని సామాజిక పద్ధతి భద్రత పథకాలైన పీఎఫ్ ఎస్ ఆర్ బి ఎస్ సి ఎస్ సి టి ట్రస్టులకు కార్మిక సంఘాల పెద్దలతో భాగ్యస్వాములతో బోర్డ్ ఆఫ్ ట్రస్ట్ ల నిర్మించాలని సిఐటియు కోరుతుంది అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉచిత బస్సు పథకానికి బస్సులు సరిపోక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని డిపోకు బస్సులు పెంచాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సత్ర పల్లి సాంబశివరావు, బొల్లం రాజు,ఆర్ శీను,సాంబయ్య, రమేష్ స్వరూప,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉచిత వైద్య శిబిరం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, నవంబర్ 19(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మునిసిపాలిటీ పరిధిలో కాళీమాత టెంపుల్ సమీపంలోని గాంధీ నగర్ బస్తీలో మంగళవారం నాడు సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు.సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో గాంధీ నగర్ నందు నిర్వహించబడిన ఈ వైద్య శిబిరంలో 115 మంది వృద్దులకు, మహిళలకు, గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిభిరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ శేషగిరి రావు . గ్రామస్తులతో మాట్లాడుతూ.. వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత పై, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు అధికార ప్రతినిధి,డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ తెలియజేశారు..ఈ సందర్భంగా గాంధీ నగర్ వీధి వీధినా కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు దోమల నివారణ మందులు కూడా పిచ్కారి చేయడం జరిగింది. అలాగే ప్రస్తుతం ఎక్కడ చూసిన కుక్క కాటు కేసులు ఎక్కువవుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్తగా పది వీధి కుక్కలను నిర్మూలించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి ఆసుపత్రి స్టాఫ్ నర్స్ వి భవాని, సానిటరీ ఇన్స్పెక్టర్ రామారావు, ఆసుపత్రి సిబ్బంది పి నందిని, కే రవి, ఆశ వర్కర్ కారం రత్తమ్మ, గాంధీ నగర్ గ్రామ పెద్దలు కారం పొట్టయ్య కారం వెంకటేశ్వర్లు, కోమలి, ఎంఎలాచ్చి నాగమణి, సేవ కొ ఆర్డినేటర్ మారేశ్వర రావు, ఎండి యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.